ESHAGNA
ఛానల్‌కి సంబంధించిన Pvt Ltd ( Broadcasting ), MSME , Trademark , Food License (Fssai) , ISI License , RNI , Trust (12A-80G) , రిజిస్ట్రేషన్ చేయబడును
RTMP సర్వర్ KEY, E పేపర్ వెబ్సైట్, న్యూస్ వెబ్సైట్ చేయబడును.

Registered No : APTEL/25/A1201

# గాయత్రి వార్తలు

జాతీయ తెలుగు దినపత్రిక

**విలేకరులు కావలెను**
గాయత్రి వార్తలు జాతీయ తెలుగు దినపత్రికలో ఆంధ్ర ప్రదేశ్ మరియు తెలంగాణ రాష్ట్రాలలోని అన్ని నియోజకవర్గ, మండల కేంద్రాలలో పనిచేయుటకు ఆసక్తి గల విలేకరులు కావలెను. అనుభవం ఉన్న వారికి ప్రాధాన్యత ఇవ్వబడును
యం. నాగేశ్వర రావు
ఎడిటర్ గాయత్రి వార్తలు
సెల్: 73860 45673

PUBLISHED FROM : DELHI - MAHARASHTRA - ANDHRA PRADESH - TELANGANA - KARNATAKA - TAMILANADU - GOA - LOCKNOW - EDITOR : M. NAGESWARARAO

ప్రచురణ : ఆంధ్రప్రదేశ్ బుధవారం 15-10-2025 సంపుటి : 1 సంచిక :121 ఎడిటర్ : యం నాగేశ్వరరావు పేజీలు : 4 వెల రు : 2/-

## 'వైద్య రంగంలో జగన్ సేవలను శత్రువులైనా అంగీకరించాల్సిందే'



- మెడికల్ కాలేజీలను ప్రైవేటీకరించి చంద్రబాబు ప్రభుత్వం ఘోర తప్పిదం చేస్తోందని మాజీ మంత్రి, వైఎస్సార్‌సీపీ సీనియర్ నేత ధర్మాన ప్రసాదరావు ఆగ్రహం వ్యక్తం చేశారు.
- దేశంలో ఎక్కడ లేని విధంగా ఒకేసారి వైఎస్ జగన్ 17 మెడికల్ కాలేజీలు తెచ్చారన్నారు.
- పేద, మధ్య తరగతి ప్రజల ఆరోగ్యానికి వైఎస్ జగన్ అధిక ప్రాధాన్యత ఇచ్చారని ధర్మాన పేర్కొన్నారు మిగతా 2లో

## టెక్ ప్రపంచంలో ఏపీకి ఇదొక
# చారిత్రక రోజు

**విశాఖపట్నంలో గూగుల్ డేటా సెంటర్ ఏర్పాటు**

**15 బిలియన్ డాలర్ల భారీ పెట్టుబడి పెట్టనున్న టెక్ దిగ్గజం**

**దేశానికి డేటా సెంటర్లు కొత్త రిఫైనరీల వంటివి**

సముద్రగర్భ కేబుల్ ద్వారా ఆసియా దేశాలతో విశాఖ అనుసంధానం

వికసిత భారత్ లక్ష్య సాధనలో ఇదొక ముందడుగు అన్న కేంద్రమంత్రి అశ్వినీ వైష్ణవ్

282.6 బిలియన్ డాలర్ల పెట్టుబడులే లక్ష్యం

ఐటీలో అత్యున్నత అడ్వయిజరీ కౌన్సిల్

ఆంధ్రప్రదేశ్ టెక్నాలజీ రంగంలో ఒక చారిత్రక ఘట్టం ఆవిష్కృతమైంది.

టెక్ దిగ్గజం గూగుల్, విశాఖపట్నంలో భారీ డేటా సెంటర్‌ను ఏర్పాటు చేయనుంది.

ఈ పరిణామం రాష్ట్ర భవిష్యత్తుకే కాకుండా, దేశ డిజిటల్ ప్రగతికి కూడా అత్యంత కీలకమని మంత్రి నారా లోకేశ్ అభిప్రాయపడ్డారు.

టెక్ ప్రపంచంలో ఏపీకి ఇది ఒక చారిత్రక రోజని అభివర్ణించారు.

ఇక, ఈ ప్రాజెక్టు కోసం ఏకంగా 15 బిలియన్ డాలర్ల పెట్టుబడి పెట్టేందుకు గూగుల్ ముందుకొచ్చినట్లు కేంద్రమంత్రి అశ్వినీ వైష్ణవ్ వెల్లడించారు.



"డేటా సెంటర్లు దేశానికి కొత్త రిఫైనరీల వంటివి. విజనరీ నాయకుడు చంద్రబాబు నాయకత్వంలో మరిన్ని ప్రాజెక్టులు ఏపీకి రానున్నాయి" అని ఆయన ధీమా వ్యక్తం చేశారు.

ఆంధ్రప్రదేశ్ టెక్నాలజీ రంగంలో ఒక చారిత్రక ఘట్టం ఆవిష్కృతమైంది. టెక్ దిగ్గజం గూగుల్, మిగతా 2లో

## విశాఖ ఏఐ రాజధానిగా మారుతుంది




- గవర్నమెంట్ హాస్పిటల్‌లో అభివృద్ధిపై సమీక్షా సమావేశం నిర్వహించారు.
- ప్రభుత్వ హాస్పిటల్‌లో ఏమేమి లోటుపాట్లు ఉన్నాయనే అంశంపై చర్చించారు.
- హాస్పిటల్లో అభివృద్ధి కార్యక్రమాలపై సమీక్ష నిర్వహించామని.. తాము ఊహించిన దానికన్నా డాక్టర్లు ఎక్కువ అభివృద్ధి చేస్తున్నారన్నారు. మిగతా 2లో

## ప్రపంచానికి మరింతమంది ట్రంప్‌లు కావాలి

కాల్పుల విరమణ ఒప్పందం కుదర్చడంలో ట్రంప్ కీలక పాత్ర పోషించారన్న ఇజ్రాయెల్

ఇజ్రాయెల్ చట్టసభ కనేసెట్ స్టాండింగ్ ఒవేషన్



అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్‌కు ఇజ్రాయెల్ ప్రభుత్వం కృతజ్ఞతలు తెలిపింది. ట్రంప్ వంటి వ్యక్తులు ప్రపంచానికి మరింత మంది అవసరమని ఆకాంక్షించింది. మిగతా 2లో

## మీరు చాలా అందంగా ఉన్నారు.. మెలోనీతో డొనాల్డ్ ట్రంప్

ఇటలీ ప్రధాని జార్జియా మెలోనీపై ట్రంప్ ప్రశంసల జల్లు

మీరు చాలా అందంగా ఉన్నారంటూ బహిరంగ వ్యాఖ్య



అమెరికా మాజీ అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ తనదైన శైలిలో మరోసారి వార్తల్లో నిలిచారు. ఇటలీ ప్రధానమంత్రి జార్జియా మెలోనీని ఉద్దేశించి ఆయన చేసిన కొన్ని సరదా మిగతా 2లో

## ఆఫ్ఘనిస్థాన్‌తో అన్ని బంధాలు కట్ చేసుకున్నట్టు పాకిస్థాన్ ప్రకటన


పాకిస్థాన్-ఆఫ్ఘన్ మధ్య ముదిరిన వివాదం

ఉగ్ర సంస్థలకు ఆఫ్ఘన్ ఆశ్రయం కల్పిస్తోందన్న పాకిస్థాన్



పాకిస్థాన్, ఆఫ్ఘనిస్థాన్ మధ్య సరిహద్దుల్లో ఉద్రిక్తతలు తారస్థాయికి చేరాయి. ఈ నేపథ్యంలో ఆఫ్ఘన్‌తో ఉన్న అన్ని రకాల ప్రత్యక్ష, పరోక్ష సంబంధాలను పూర్తిగా నిలిపివేస్తున్నట్లు పాకిస్థాన్ సంచలన మిగతా 2లో

### కిషన్ రెడ్డి గారూ... ఎన్ని ఓట్లతో ఓడిపోతారు?..
## మీ గౌరవం ప్రమాదంలో ఉంది



- కిషన్ రెడ్డిపై మరోసారి రాజాసింగ్ సంచలన వ్యాఖ్యలు
- జూబ్లీహిల్స్ లో ఎన్ని ఓట్లతో ఓడిపోతారని ప్రశ్న
- ఓడిపోయాక కేంద్ర పెద్దలకు ముఖం ఎలా చూపిస్తారని ప్రశ్న

కేంద్ర మంత్రి కిషన్ రెడ్డిని లక్ష్యంగా చేసుకుని గోషామహల్ ఎమ్మెల్యే రాజాసింగ్ మరోసారి తీవ్ర స్థాయిలో విమర్శలు గుప్పించారు. జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలో పోటీ చేస్తే ఎన్ని ఓట్ల తేడాతో ఓడిపోతారని కిషన్ రెడ్డిని ఆయన సూటిగా ప్రశ్నించడం పార్టీ వర్గాల్లో కలకలం రేపింది.కిషన్ రెడ్డి ప్రాతినిధ్యం వహిస్తున్న సికింద్రాబాద్ పార్లమెంట్ సెగ్మెంట్ పరిధిలోనే జూబ్లీహిల్స్ మిగతా 2లో

## ఉమ్మడి నల్గొండ జిల్లాలో ఒక రాజకీయ
# శకం ముగిసింది

**యువత జాబ్ మేళాను సద్వినియోగం చేసుకోవాలి**

**ఉమ్మడి నల్గొండ జిల్లా కాంగ్రెస్ పార్టీ కంచుకోట**

**భారతదేశంలో నల్గొండ లో గెలుపు అరుదైన గెలుపు**

**కాంగ్రెస్ పార్టీ దినదిన అభివృద్ధి చెందుతుంది**

ఉమ్మడి నల్లగొండ జిల్లాలో ఒక రాజకీయ శాఖ ముగిసింది అని తెలంగాణ రాష్ట్ర పౌరసరఫరాల నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి అన్నారు.

సూర్యాపేట జిల్లా కేంద్రంలోని జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో డిసిసి కార్యవర్గ సమావేశంలో ఆయన పాల్గొన్నారు.

కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన తర్వాత సన్న బియ్యం పంపిణీ, రేషన్ కార్డుల పంపిణీ, ఫ్రీ బస్సు, రైతులకు ధాన్యం కొనుగోలు విషయంలో ఇలా అన్నిట్లోనూ కాంగ్రెస్ ప్రభుత్వం ముందు ఉంది అని తెలిపారు.

ఉమ్మడి నల్గొండ జిల్లాలో కాంగ్రెస్ పార్టీని బలంగా నిలబెడతామని తెలిపారు.

ఎస్సారెస్పీ ప్రాజెక్టుకు రాంరెడ్డి దామోదర్ రెడ్డి పేరును ముఖ్యమంత్రి ఖరారు చేశారని రెండు రోజులలో జీవో వస్తుందని తెలిపారు.

తొందర్లోనే గోదావరి జలాలు సూర్యాపేటకు తీసుకొని వస్తామని తెలిపారు.

దానివలన ఆ నీళ్లు ఈరోజు ఈ ఉమ్మడి నల్గొండ జిల్లాకు వస్తున్నాయని తెలిపారు.

ఎస్సారెస్పీ నీళ్ల కోసం రాంరెడ్డి దామోదర్ రెడ్డి రక్త దర్పణం చేశారని తెలిపారు.

ఉమ్మడి నల్గొండ జిల్లాలో కాంగ్రెస్ పార్టీని బలంగా నిలబెడతామని తెలిపారు.

ఉమ్మడి నల్లగొండ జిల్లాలో ఒక రాజకీయ శాఖ ముగిసింది అని తెలంగాణ రాష్ట్ర పౌరసరఫరాల నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి అన్నారు. సూర్యాపేట జిల్లా కేంద్రంలోని జిల్లా కాంగ్రెస్ పార్టీ మిగతా 2లో

**ఉమ్మడి నల్గొండ జిల్లాలో కాంగ్రెస్ పార్టీని బలంగా నిలబెడతామని తెలిపారు. ఎస్సారెస్పీ ప్రాజెక్టుకు రాంరెడ్డి దామోదర్ రెడ్డి పేరును ముఖ్యమంత్రి ఖరారు చేశారని రెండు రోజులలో జీవో వస్తుందని తెలిపారు. ఎస్సారెస్పీ నీళ్ల కోసం రాంరెడ్డి దామోదర్ రెడ్డి రక్త దర్పణం చేశారని తెలిపారు.**



## మాగంటి సునీతని అవమానిస్తారా..



- జూబ్లీహిల్స్ ఉప ఎన్నిక బీఆర్ఎస్ అభ్యర్థి మాగంటి సునీతను మంత్రులు తుమ్మల నాగేశ్వరరావు, పొన్నం ప్రభాకర్‌లు అవమానించారని మాజీ మంత్రి శ్రీనివాస్ గౌడ్ ధ్వజమెత్తారు.
- మంత్రులకి అసలు మానవత్వం ఉందా...? అని ప్రశ్నించారు శ్రీనివాస్ గౌడ్.
- ప్రజల నుంచి వచ్చిన స్పందనతో మాగంటి సునీత కన్నీళ్లు పెట్టుకున్నారని చెప్పుకొచ్చారు.

హైదరాబాద్ : జూబ్లీహిల్స్ ఉప ఎన్నిక బీఆర్ఎస్ అభ్యర్థి మాగంటి సునీతను మంత్రులు మిగతా 2లో

## సాంకేతికతతో నూతన
# ఆవిష్కరణలు వస్తున్నాయి

**రాష్ట్ర చరిత్రలో సువర్ణ అధ్యాయం**

గూగుల్ డేటా సెంటర్‌ను విశాఖలో ఏర్పాటు చేసేందుకు ఒప్పందం శుభ పరిణామమని హోం మంత్రి వంగలపూడి అనిత అన్నారు.


రాష్ట్ర చరిత్రలో ఇదొక సువర్ణ అధ్యాయంగా అభివర్ణించారు.

గూగుల్ డేటా సెంటర్ రాకతో ఉత్తరాంధ్ర ప్రపంచ పటంలో నిలవనుందన్నారు.




గూగుల్ డేటా సెంటర్‌ను విశాఖలో ఏర్పాటు చేసేందుకు ఒప్పందం శుభ పరిణామమని మిగతా 2లో

### హిందూ, ముస్లిం అందరూ కలిసి హైదరాబాద్‌ను కాపాడుకోవాలి



కాంగ్రెస్ గెలిస్తే మీ ఇండ్ల మీదకి బుల్డోజర్లు వస్తాయని మాజీ మంత్రి, ఎమ్మెల్యే హరీశ్‌రావు సంచలన వ్యాఖ్యలు చేశారు.

హైడ్రా బంద్ కావాలంటే మాగంటి సునీతమ్మ గెలవాలి. లేదంటే నేను ఇండ్లు కూలగొట్టినా నన్నే గెలిపించారు అని ఇంకా ఇండ్లు కులగొడుతాడని ఆరోపించారు.

జూబ్లీహిల్స్ నియోజకవర్గం బీఆర్ఎస్ పార్టీ ముఖ్య కార్యకర్తల సమావేశంలో హరీశ్‌రావు పాల్గొని ప్రసంగించారు.

కాంగ్రెస్ గెలిస్తే మీ ఇండ్ల మీదకి బుల్డోజర్లు వస్తాయని మాజీ మంత్రి, ఎమ్మెల్యే హరీశ్‌రావు మిగతా 2లో

## విద్యుత్ ఉద్యోగుల ఆందోళనపై
# కూటమి ప్రభుత్వ మొండి వైఖరి తగదు

**విద్యుత్ ఉద్యోగుల నిరవధిక సమ్మెకు కాంగ్రెస్ పార్టీ పూర్తి మద్దతు**

ప్రభుత్వ మొండి వైఖరి వల్లే ఉద్యోగులు సమ్మెకు దిగారని షర్మిల విమర్శ

జేఏసీ నేతలను వెంటనే చర్చలకు పిలిచి డిమాండ్లు పరిష్కరించాలని డిమాండ్

27 వేల మంది కాంట్రాక్టు సిబ్బందిని విలీనం చేయాలని ప్రభుత్వానికి సూచన

పెండింగ్‌లో ఉన్న డీఏలు, అపరిమిత వైద్య సదుపాయం అమలు చేయాలని విజ్ఞప్తి




ఆంధ్రప్రదేశ్‌లో విద్యుత్ ఉద్యోగులు మంగళవారం నుంచి చేపడుతున్న నిరవధిక సమ్మెకు కాంగ్రెస్ పార్టీ తన సంపూర్ణ మద్దతు ప్రకటించింది. ఉద్యోగుల డిమాండ్ల పట్ల రాష్ట్ర ప్రభుత్వం అనుసరిస్తున్న మొండి వైఖరి సరికాదని ఏపీ కాంగ్రెస్ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల తీవ్రంగా విమర్శించారు. మిగతా 2లో

వార్తలు
15-10-2025

## ప్రపంచానికి మరింతమంది ట్రంప్‌లు కావాలి

ఇజ్రాయెల్-హమాస్ మధ్య కాల్పుల విరమణ ఒప్పందం కుదర్చడంలో కీలక పాత్ర పోషించినందుకు బెంజమిన్ నేతన్యాహు ప్రభుత్వం ట్రంప్‌కు ఘనంగా కృతజ్ఞతలు తెలిపింది. ఇజ్రాయెల్ చట్టసభ కనేసెట్ ఆయనకు స్టాండింగ్ ఒవేషన్ ఇచ్చింది.వచ్చే సంవత్సరం నోబెల్ శాంతి బహుమతికి ఆయన పేరును ప్రతిపాదిస్తామని ఇజ్రాయెల్ ప్రభుత్వం వెల్లడించింది. ట్రంప్ ఇజ్రాయెల్‌లో పర్యటిస్తున్నారు. ఆ దేశ ప్రధాని నెతన్యాహుతో కలిసి జెరూసలెంలోని చట్టసభకు వెళ్లారు. ఇజ్రాయెల్ ప్రజాప్రతినిధులు ట్రంప్‌కు ఘన స్వాగతం పలికారు. కాల్పుల ఒప్పందం చేసినందుకు గాను లేచి నిలబడి రెండున్నర నిమిషాల పాటు చప్పట్లతో కృతజ్ఞతలు తెలిపారు.ఈ సందర్భంగా స్పీకర్ ఒహనా మాట్లాడుతూ, బందీల విడుదలకు ట్రంప్ కృషి చేశారని కొనియాడారు. యూదు ప్రజలు ఆయనను వేల సంవత్సరాలు గుర్తు పెట్టుకుంటారని అన్నారు. ప్రపంచంలో శాంతిస్థాపన కోసం ఆయన ఎంతో కృషి చేస్తున్నారని అన్నారు. నోబెల్ శాంతి బహుమతికి ట్రంప్ కంటే అర్హులు ప్రపంచంలో ఎవరూ లేరని అన్నారు.ఇజ్రాయెల్ ప్రధాని నెతన్యాహు మాట్లాడుతూ, యుద్ధం ముగిసేలా గాజా ఒప్పందం చేసినందుకు ట్రంప్‌కు కృతజ్ఞతలు తెలిపారు. ట్రంప్ తప్పకుండా నోబెల్ బహుమతి సాధిస్తారని విశ్వాసం వ్యక్తం చేశారు. కాగా, అంతకుముందు ట్రంప్, నెతన్యాహు భేటీ అయ్యారు. ఈ సందర్భంగా బంగారు పావురాన్ని ట్రంప్‌కు కానుకగా ఇచ్చారు.

## మీరు చాలా అందంగా ఉన్నారు.. మెలోనీతో డొనాల్డ్ ట్రంప్

వ్యాఖ్యలు ఇప్పుడు సోషల్ మీడియాలో విపరీతంగా వైరల్ అవుతున్నాయి. ఓ అంతర్జాతీయ కార్యక్రమంలో ఇతర దేశాధినేతల సమక్షంలో మెలోనీ అందాన్ని ఆయన బహిరంగంగా ప్రశంసించారు.ఈజిప్టులో జరిగిన ఓ శాంతి ఒప్పందంపై సంతకాల కార్యక్రమానికి ట్రంప్, మెలోనీ సహా పలువురు నేతలు హాజరయ్యారు. ఈ సందర్భంగా ట్రంప్ మాట్లాడుతూ, “నిజానికి ఇలాంటి మాటలు చెప్పడానికి నాకు అనుమతి లేదు. బహుశా ఇలా మాట్లాడితే నా రాజకీయ జీవితం కూడా ముగిసిపోవచ్చు. అయినా సరే నేను ఆ అవకాశాన్ని తీసుకుంటున్నాను” అని అన్నారు. అనంతరం మెలోనీ వైపు చూస్తూ, “మిమ్మల్ని అందంగా ఉన్నారని పిలవడంలో మీకు ఎలాంటి అభ్యంతరం లేదు కదా? ఎందుకంటే మీరు నిజంగానే అలా ఉన్నారు” అని పేర్కొన్నారు.ట్రంప్ చేసిన ఈ వ్యాఖ్యలతో అక్కడి వాతావరణం ఒక్కసారిగా ఆహ్లాదకరంగా మారింది. ప్రధాని మెలోనీతో పాటు అక్కడ ఉన్న ఇతర నేతలందరూ నవ్వులు చిందించారు. అనంతరం ట్రంప్ మాట్లాడుతూ.. జార్జియా మెలోనీ ఒక అద్భుతమైన నాయకురాలని కొనియాడారు. శాంతి ఒప్పందం కోసం ఆమె ఇక్కడికి వచ్చినందుకు ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలిపారు. ఈ ఘటనకు సంబంధించిన వీడియోలు ప్రస్తుతం నెట్టింట చక్కర్లు కొడుతున్నాయి.

## ఆఫ్ఘనిస్థాన్‌తో అన్ని బంధాలు కట్ చేసుకున్నట్టు పాకిస్థాన్ ప్రకటన

ప్రకటన చేసింది. ఇరు దేశాల బలగాల మధ్య ఘర్షణలు తీవ్రతరమైన నేపథ్యంలో పాక్ ఈ కీలక నిర్ణయం తీసుకుంది.ఓ వార్తా సంస్థ కార్యక్రమంలో మాట్లాడిన పాక్ రక్షణ మంత్రి ఖవాజా ఆసిఫ్, ఇరు దేశాల మధ్య ప్రస్తుతం ప్రతిష్టంభన నెలకొందని, శత్రుత్వం ముదిరిందని స్పష్టం చేశారు. “ఇప్పటికిప్పుడు ఆఫ్ఘనిస్థాన్‌తో మాకు ప్రత్యక్షంగా గానీ, పరోక్షంగా గానీ ఎలాంటి సంబంధాలు లేవు” అని ఆయన తేల్చిచెప్పారు. బెదిరింపులు కొనసాగుతుండగా చర్చలు జరపడం సరైంది కాదని, ఉగ్రవాద ముప్పుపై చర్యలు తీసుకున్న తర్వాతే చర్చలకు అవకాశం ఉంటుందని ఆయన పేర్కొన్నారు.తమ సైన్యం జరిపిన దాడులను ఆసిఫ్ పూర్తిగా సమర్థించారు. తమపై జరిగిన దాడికి ప్రతిదాడి చేయడం సహజమని అన్నారు. తాము సాధారణ పౌరులను లక్ష్యంగా చేసుకోలేదని, కేవలం ఉగ్రవాదుల రహస్య స్థావరాలపైనే దాడులు చేశామని వివరించారు. ఆఫ్ఘనిస్థాన్ గడ్డపై నుంచి తెహ్రీక్-ఇ-తాలిబన్ పాకిస్థాన్ (టీటీపీ) లాంటి అనేక ఉగ్రవాద సంస్థలు పనిచేస్తున్నాయని ఆయన ఆరోపించారు.

## కిషన్ రెడ్డి గారూ... ఎన్ని ఓట్లతో ఓడిపోతారు?.. మీ గౌరవం ప్రమాదంలో ఉంది

అసెంబ్లీ నియోజకవర్గం ఉందని రాజాసింగ్ గుర్తుచేశారు. “కిషన్ రెడ్డి గారూ, జూబ్లీహిల్స్‌లో మీరు బీఆర్ఎస్‌ను గెలిపిస్తారా లేక కాంగ్రెస్‌ను గెలిపిస్తారా? అని ప్రజలు సోషల్ మీడియాలో ప్రశ్నిస్తున్నారు. ఇది మీ గౌరవానికి సంబంధించిన విషయం” అని రాజాసింగ్ వ్యాఖ్యానించారు.అంతటితో ఆగకుండా, “ఒకవేళ మీరు భారీ ఓట్ల తేడాతో ఓటమి పాలైతే కేంద్రంలోని పెద్దల ముందు మీ ముఖం ఎలా చూపిస్తారు? ఈ విషయం గురించి కొంచెమైనా ఆలోచించారా?” అని విమర్శించారు. తనపై వ్యక్తిగత కక్ష సాధింపు చర్యలు జరుగుతున్నాయని ఆరోపిస్తూ, “నన్ను నాశనం చేసి బయటకు పంపించారు. ఏదో ఒక రోజు మీరు కూడా కచ్చితంగా వెళ్తారు” అంటూ కిషన్ రెడ్డిపై రాజాసింగ్ సంచలన ఆరోపణలు చేశారు.గత కొంతకాలంగా కిషన్ రెడ్డి, రాజాసింగ్ మధ్య మాటల యుద్ధం కొనసాగుతున్న విషయం తెలిసిందే. తాజా వ్యాఖ్యలతో వీరి మధ్య ఉన్న విభేదాలు మరోసారి స్పష్టంగా బయటపడ్డాయి.

## మాగంటి సునీతని అవమానిస్తారా..

తుమ్మల నాగేశ్వరరావు, పొన్నం ప్రభాకర్‌లు అవమానించారని మాజీ మంత్రి శ్రీనివాస్ గౌడ్ ధ్వజమెత్తారు. తెలంగాణ భవన్‌లో శ్రీనివాస్ గౌడ్ మీడియాతో మాట్లాడారు. మంత్రులకి అసలు మానవత్వం ఉందా...? అని ప్రశ్నించారు శ్రీనివాస్ గౌడ్.ప్రజల నుంచి వచ్చిన స్పందనతో మాగంటి సునీత కన్నీళ్లు పెట్టుకున్నారని చెప్పుకొచ్చారు. కమ్మ సామాజికవర్గం వాళ్లు ఓట్లు వేస్తే అదే సామాజికవర్గం నుంచి తుమ్మల నాగేశ్వరరావు మంత్రి అయ్యారని పేర్కొన్నారు. అదే సామాజికవర్గం ఎమ్మెల్యే మాగంటి గోపీనాథ్ చనిపోతే ఉప ఎన్నిక వచ్చిందని గుర్తుచేశారు. మాగంటి సునీత బిడ్డలు, కొడుకు ప్రచారం చేస్తే యాక్షన్ ఎలా అవుతుంది..? అని ప్రశ్నల వర్షం కురిపించారు శ్రీనివాస్ గౌడ్.మంత్రులు తుమ్మల నాగేశ్వరరావు, పొన్నం ప్రభాకర్‌లు వెంటనే మాగంటి సునీతకు క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. పొన్నం ప్రభాకర్ మాట్లాడుతుంటే పక్కనే మేయర్ ఉన్నారని.. బీఆర్ఎస్ నుంచి గెలిచి మేయర్ కాంగ్రెస్‌లో చేరారని ఫైర్ అయ్యారు. మాగంటి సునీతని మంత్రులు అవమానిస్తుంటే మహిళా మేయర్ కనీసం స్పందించి ఉంటే బాగుండేదని చెప్పుకొచ్చారు. మాజీ ప్రధానమంత్రి రాజీవ్ గాంధీ చనిపోతే దేశవ్యాప్తంగా రాజీవ్ గాంధీ ఫొటోలతో ప్రచారం చేయలేదా..? అని నిలదీశారు. ఆడబిడ్డను మంత్రులు తుమ్మల, పొన్నం ప్రభాకర్ అవమానించారని ఫైర్ అయ్యారు. మంత్రుల భాషను మహిళలు గమనించాలని శ్రీనివాస్ గౌడ్ పేర్కొన్నారు.

## ‘వైద్య రంగంలో జగన్ సేవలను శత్రువులైనా అంగీకరించాల్సిందే’

మెడికల్ కాలేజీలను ప్రైవేటీకరించి చంద్రబాబు ప్రభుత్వం ఘోర తప్పిదం చేస్తోందని మాజీ మంత్రి, వైఎస్సార్‌సీపీ సీనియర్ నేత ధర్మాన ప్రసాదరావు ఆగ్రహం వ్యక్తం చేశారు.ఆయన మీడియా సమావేశంలో మాట్లాడుతూ.. దేశంలో ఎక్కడ లేని విధంగా ఒకేసారి వైఎస్ జగన్ 17 మెడికల్ కాలేజీలు తెచ్చారన్నారు. పేద, మధ్య తరగతి ప్రజల ఆరోగ్యానికి వైఎస్ జగన్ అధిక ప్రాధాన్యత ఇచ్చారని ధర్మాన పేర్కొన్నారు.పేద, మధ్యం తరగతి కుటుంబాల్లో ఒకరికి ఆరోగ్యం పాడైనా అప్పుల పాలవుతున్నారు. ఆరోగ్యశ్రీ, ప్రభుత్వ మెడికల్ కాలేజీలు పేద, మధ్య తరగతి వారి కోసమే. వైద్య విద్యను అధిక ఖరీదు చేస్తే పేదలు ఎలా చదువుకోగలరు?. కోట్లు పెట్టి మెడికల్ సీట్లు కొన్నవారు ప్రజల ఆరోగ్యం గురించి ఆలోచిస్తారా?. మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణ నిర్ణయాన్ని తక్షణమే చంద్రబాబు మార్చుకోవాలి” అని ధర్మాన? ప్రసాదరావు డిమాండ్ చేశారు.“నాణ్యమైన విద్య ఒక్కటే సమసమాజాన్ని స్థాపించగలదు. సమ సమాజాన్ని స్థాపనే లక్ష్యంగా వైఎస్సార్‌సీ హయాంలో విద్య, వైద్యానికి ప్రాధాన్యత ఇచ్చాం. రాజ్యాంగం ఏం చెప్పేది కూడా కూటమి పాలకులకు తెలియదా?. విద్య, వైద్యం ప్రైవేటీకరణ ప్రజలకు అంగీకారం కాదు. వైద్య రంగంలో వైఎస్ జగన్ చేసిన సేవలను శత్రువులైనా అంగీకరించాల్సిందే. పలాస కిడ్నీ ఆసుపత్రి, "సెర్చ్ సెంటర్ వైఎస్ జగన్ పాలనకు గొప్ప నిదర్శనం” అని ధర్మాన ప్రసాదరావు పేర్కొన్నారు.

## విశాఖ ఏఐ రాజధానిగా మారుతుంది

గవర్నమెంట్ హాస్పిటల్‌లో అభివృద్ధిపై సమీక్షా సమావేశం నిర్వహించారు. ప్రభుత్వ హాస్పిటల్‌లో ఏమేమి లోటుపాట్లు ఉన్నాయనే అంశంపై చర్చించారు. ఈ సమావేశంలో ఎంపీ కేశినేని చిన్ని పాల్గొన్నారు. విశాఖపట్నానికి గూగుల్ ఏఐ హబ్ రావడం ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రతిష్టను మరింత పెంచుతుందని ఏపీ రెవెన్యూ, రిజిస్ట్రేషన్, స్టాంప్స్ శాఖామంత్రి అనగాని సత్యప్రసాద్ వ్యాఖ్యానించారు. ప్రపంచంలోనే అత్యంత ప్రతిష్టాత్మకమైన గూగుల్ టెక్ సంస్థ విశాఖపట్నానికి రావడం నవ్యాంధ్రప్రదేశ్‌కు శుభపరిణామమని అభివర్ణించారు. కర్నూలు జిల్లాలో మంత్రి అనగాని సత్యప్రసాద్ పర్యటించారు. ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడారు.సీఎం చంద్రబాబు ఆనాడు ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో మైక్రోసాఫ్ట్ వంటి దిగ్గజ సంస్థలని తీసుకువచ్చి హైదరాబాద్‌ని అభివృద్ధి చేశారని.. ఇవాళ విశాఖకు గూగుల్‌ని తీసుకువచ్చి ఆంధ్రప్రదేశ్ ముఖచిత్రాన్ని మార్చుతున్నారని ప్రశంసించారు.

## పేదవాడి ఆరోగ్యానికి అండగా ప్రభుత్వం: ఎంపీ కేశినేని

గవర్నమెంట్ హాస్పిటల్‌లో అభివృద్ధిపై ఈరోజు (మంగళవారం) సమీక్షా సమావేశం నిర్వహించారు. ప్రభుత్వ హాస్పిటల్‌లో ఏమేమి లోటుపాట్లు ఉన్నాయనే అంశంపై చర్చించారు. ఈ సమావేశంలో ఎంపీ కేశినేని చిన్ని (%ఫీూ ఖవంఱఅవఅఱ జష్ఱఅఅఱ%) పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. హాస్పిటల్లో అభివృద్ధి కార్యక్రమాలపై సమీక్ష నిర్వహించామని.. తాము ఊహించిన దానికన్నా డాక్టర్లు ఎక్కువ అభివృద్ధి చేస్తున్నారన్నారు. పెద్దపెద్ద హాస్పిటల్స్‌లో అవ్వని ఆపరేషన్స్ ప్రభుత్వ హాస్పిటల్లో చేసి కేసులు సాల్వ్ చేస్తున్నారని తెలిపారు.వైద్యులు కొన్ని రిక్వైర్మెంట్స్ అడిగారని.. వాటిని త్వరలోనే వాళ్లకు అందజేస్తామని వెల్లడించారు. ఎప్పటికప్పుడు కొత్త టెక్నాలజీని అందుబాటులోకి తీసుకువస్తున్నామన్నారు. త్వరలో కన్స్ట్రక్షన్ రెడీ అయిపోతే మరిన్ని అధునాతన పరికరాలతో ప్రజలకు సేవలు అందించేందుకు సిద్ధంగా ఉన్నామని స్పష్టం చేశారు. పేదవాడి కోసం ప్రభుత్వం ఎప్పుడూ అండగా ఉంటుందని ఎంపీ కేశినేని చిన్ని హామీ ఇచ్చారు.

# టెక్ ప్రపంచంలో ఏపీకి ఇదొక చారిత్రక రోజు

విశాఖపట్నంలో భారీ డేటా సెంటర్‌ను ఏర్పాటు చేయనుంది. ఈ పరిణామం రాష్ట్ర భవిష్యత్తుకే కాకుండా, దేశ డిజిటల్ ప్రగతికి కూడా అత్యంత కీలకమని మంత్రి నారా లోకేశ్ అభిప్రాయపడ్డారు. టెక్ ప్రపంచంలో ఏపీకి ఇది ఒక చారిత్రక రోజని అభివర్ణించారు. ఇక, ఈ ప్రాజెక్టు కోసం ఏకంగా 15 బిలియన్ డాలర్ల పెట్టుబడి పెట్టేందుకు గూగుల్ ముందు కొచ్చినట్లు కేంద్రమంత్రి అశ్వినీ వైష్ణవ్ వెల్లడించారు. ఈ సందర్భంగా రాష్ట్ర ఐటీ శాఖ మంత్రి నారా లోకేశ్ మాట్లాడుతూ... “డేటా సెంటర్లు దేశానికి కొత్త రిఫైనరీల వంటివి. విజనరీ నాయకుడు చంద్రబాబు నాయకత్వంలో మరిన్ని ప్రాజెక్టులు ఏపీకి రానున్నాయి” అని ఆయన ధీమా వ్యక్తం చేశారు. గూగుల్ రాకతో ఏపీ గ్లోబల్ టెక్ మ్యాప్‌పై తన స్థానాన్ని పదిలం చేసుకుంటుందని, డిజిటల్ ఇన్నోవేషన్, ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ (ఏఐ) రంగాల్లో కొత్త అధ్యాయం మొదలైందని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్న రియల్ టైమ్ గవర్నెన్స్ వంటి సేవలకు గూగుల్ మరింత సహకారం అందించాలని కోరారు.కేంద్ర ఐటీ, రైల్వే శాఖ మంత్రి అశ్వినీ వైష్ణవ్ మాట్లాడుతూ, గూగుల్ నిర్ణయం దేశంలోని ప్రతి ఒక్కరి జీవితంలో మార్పు తీసుకువస్తుందన్నారు. “టెక్నాలజీకి ప్రాధాన్యమిచ్చే ఆంధ్రప్రదేశ్ లాంటి రాష్ట్రాలు దేశ ప్రగతికి కీలకం. కేంద్రం తీసుకొచ్చిన డేటా సెంటర్ పాలసీ వల్లే ఇలాంటివి సాధ్యమవుతున్నాయి” అని వివరించారు. ఈ డేటా సెంటర్‌తో పాటు సముద్రగర్భ కేబుల్ వ్యవస్థ ద్వారా విశాఖ నగరం దక్షిణాసియా, ఆస్ట్రేలియా వంటి దేశాలతో అనుసంధానమవుతుందని తెలిపారు. మయన్మార్ మీదుగా ఈశాన్య రాష్ట్రాలకు కూడా కనెక్టివిటీని మెరుగుపరిచేందుకు గూగుల్ సహకరించాలని ఆయన కోరారు.ఏఐ వల్ల ఉద్యోగాలపై నెలకొన్న ఆందోళనలను ప్రస్తావిస్తూ, నైపుణ్యాలను పెంచుకోవడం ద్వారా టెక్ నిపుణులకు మరిన్ని అవకాశాలు వస్తాయని కేంద్రమంత్రి భరోసా ఇచ్చారు. మొత్తంగా, విశాఖలో గూగుల్ డేటా సెంటర్ ఏర్పాటు రాష్ట్రానికి పెట్టుబడులను ఆకర్షించడమే కాకుండా, 2047 వికసిత భారత్ లక్ష్య సాధనలో కీలక ముందడుగుగా నిలుస్తోంది.ఐటీ రంగంలో 282.5 బిలియన్ డాలర్ల పెట్టుబడి లక్ష్యంగా, యువతకు ఉపాధి కల్పించేందుకు వీలుగా మంత్రి లోకేశ్ నేతృత్వంలో 16 మందితో కూడిన రాష్ట్రస్థాయి అత్యున్నత కౌన్సిల్‌ను ప్రభుత్వం ఏర్పాటు చేసింది. ఈ మేరకు సోమవారం ఐటీ, ఎలక్ట్రానిక్స్ శాఖ కార్యదర్శి కాటమనేని భాస్కర్ ఉత్తర్వు జారీ చేశారు. జాతీయ స్థాయిలో ప్రఖ్యాత ఐటీ కంపెనీలలైన ఇండియా అండ్ సార్క్ సియోనా డైరెక్టర్ సుజిత్ బాబు, ఇన్ఫోసిస్, ఫైనాన్స్ వైస్ ప్రెసిడెంట్ సునీల్‌కుమార్, ఐబీఎం ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ నందిని సింగ్, కాగ్నిజెంట్ వైస్‌ప్రెసిడెంట్ గౌరవ్ హజారా, టీసీఎస్, రీజియన్ హెడ్ ఎం.రవి భావరాజు, ఐటీ డెవలప్‌మెంట్ సెంటర్స్ హెడ్స్ విభాగంలో సిస్టమ్స్ పెర్సిస్టెంట్ సిస్టమ్ సీనియర్ వైస్ ప్రెసిడెంట్ విష్ణు మామిడిపల్లి, కోవర్కింగ్ స్పేస్ విభాగంలో వి-వర్క్ సీఈవో విశ్వని, ఇండిక్యూబ్ చైర్మన్ రిషి దాస్, 91 స్ప్రింగ్ బోర్డు సీఓఓ సమీర్ సింగ్, నాస్కామ్, నాస్కమ్ వైస్ ప్రెసిడెంట్ సంగీతా గుప్త, సీఐఐ ఏపీ చైర్మన్ మురళీకృష్ణ, ఆక్వా ఎక్స్ఛేంజ్ అగ్రిటెక్ సీఈవో పవర్ కృష్ణ, ఆర్అండ్‌డీ విభాగంలో నాస్కమ్ సీఈవో సంజీవ్ మల్హోత్ర, కాటమనేని భాస్కర్, పరిశ్రమల శాఖ ముఖ్య కార్యదర్శి యువరాజ్ ఇందులో ఉన్నారు.అడ్డంకులు ఎదురైనా, ఆటంకాలు సృష్టించినా మెగా డీఎస్సీ మాట నిలబెట్టుకున్నామని మంత్రి లోకేశ్ పేర్కొన్నారు. మెగా డీఎస్సీ టీచర్లు సోమవారం నుంచి విధుల్లోకి వస్తున్న సందర్భంగా ఆయన ఎక్స్ వేదికగా వారికి శుభాకాంక్షలు తెలియజేశారు. ‘పిల్లలను ఉత్తమ పౌరులుగా తీర్చిదిద్దుతున్న లక్షలాది మంది టీచర్లకు.. ఇప్పుడు కొత్తగా మరో 16వేల మంది కొత్త టీచర్లు తోడవుతున్నారు. అంతాకలిసి విద్యార్థుల సమగ్ర వికాసాన్ని గురుతర బాధ్యతగా నిర్వర్తించాలి’ అని లోకేశ్ ఆకాక్షించారు.కార్యాలయంలో డిసిసి కార్యవర్గ సమావేశంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా దివంగత మాజీమంత్రి సూర్యాపేట నియోజకవర్గం ఇంచార్జ్ రాంరెడ్డి దామోదర్ రెడ్డి కి రెండు నిమిషాలు మౌనం పాటించి మాట్లాడారు.. ఉమ్మడి నల్గొండ జిల్లా కాంగ్రెస్ పార్టీ కంచుకోట అని అన్నారు. భారతదేశంలో నల్గొండ లో గెలుపు అరుదైన గెలుపు అని అన్నారు.కాంగ్రెస్ పార్టీ దినదిన అభివృద్ధి చెందుతుందని తెలిపారు.

# జూబ్లీహిల్స్‌లో బీఆర్ఎస్ గెలుపు పక్కా.. మెజార్టీనే మిగిలి ఉంది

కాంగ్రెస్ పార్టీకి, ప్రజల మేలు కాంక్షించే కారు పార్టీకి మధ్యే ఉంటుందని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీ రామారావు అన్నారు. ప్రజల సంక్షేమం కోసం పాటుపడే బీఆర్ఎస్ కావాలో, హైడ్రా పేరుతో సామాన్య ప్రజల ఇళ్లను కూల్చేయడమే ఎజెండాగా పెట్టుకున్న కాంగ్రెస్ పార్టీ కావాలో ప్రజలు నిర్ణయించుకోవాలని సూచించారు. ఢిల్లీలోని కాంగ్రెస్ పెద్దలకు సెగ తగిలేలా జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో ఓటర్లు తీర్పు ఇవ్వాలని కోరారు. రహమత్‌నగర్ డివిజన్ క్వారీ మైదానంలో సోమవారం ఏర్పాటుచేసిన నియోజకవర్గ స్థాయి బీఆర్ఎస్ కార్యకర్తల సమావేశంలో కేటీఆర్ పాల్గొని ప్రసంగించారు. హైదరాబాద్ నగరాన్ని ‘హైడ్రా’బాద్‌గా మార్చి రేవంత్‌రెడ్డి ప్రభుత్వం అభివృద్ధిని దెబ్బతీసిందని ఆరోపించారు. బీఆర్ఎస్ పార్టీ రూపొందించిన బాకీ కార్డులను ఇంటింటికి పంపిణీ చేసి కాంగ్రెస్ ప్రభుత్వాన్ని ఎండగట్టాలని పార్టీ శ్రేణులకు సూచించారు. కాంగ్రెస్ నేత రాహుల్‌గాంధీ దేశవ్యాప్తంగా ఓట్‌చోరీ అంటుంటే.. జూబ్లీహిల్స్ ఎన్నికల్లో ఆ పార్టీయే ఓట్‌చోరీకి పాల్పడిందని విమర్శించారు. జూబ్లీహిల్స్‌లో 20 వేల దొంగ ఓట్లను చేర్పిందని ఆరోపించారు. బీఆర్ఎస్ కార్యకర్తల కసి, పట్టుదల, తపన పార్టీ విజయానికి నాంది కావాలని కేటీఆర్ పిలుపునిచ్చారు. ‘కాంగ్రెస్ పాలనపై ఆగ్రహంతో ఉన్నవారు సీఎం రేవంత్‌రెడ్డిని తిట్టరాని తిట్లు తిడుతున్నారు. ధోకా తిన్న తెలంగాణకు ఇవాళ మోకా వచ్చింది. ప్రతి ఇంటికి వెళ్లి నిజం చెప్పాలి. గులాబీ జెండా రెపరెపలాడాలి. కాంగ్రెస్ ప్రభుత్వంలో మోసపోయిన ప్రతి ఒక్కరినీ కలిసి బాకీ కార్డులు పంచాలి’అని సూచించారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఇప్పటికీ వృద్ధులకు రూ.48 వేలు, పెళ్లి అయిన ఆడబిడ్డలకు తులం బంగారం, మహాలక్ష్మి కింద మహిళలకు రూ.40 వేల చొప్పున బాకీ ఉందని అన్నారు. బతుకమ్మ చీరలు, రంజాన్ తోఫా ఇవ్వడం లేదని కేటీఆర్ ఆరోపించారు. 2 లక్షల ఉద్యోగాలు ఇస్తామని చెప్పి, అందులో కనీసం 5 శాతం ఉద్యోగాలు కూడా ఇవ్వలేదని మండిపడ్డారు. ఆటో డ్రైవర్లు మొదలుకొని బస్ డ్రైవర్ల వరకు అందరి చూపు ఇప్పుడు జూబ్లీహిల్స్ ఎన్నికల వైపే ఉందని కేటీఆర్ అన్నారు. ‘ఆటోడ్రైవర్లకు సంక్షేమ బోర్డులు పెడతామన్నారు. ఇంతవరకు అతీగతీ లేదు. ఇందిరమ్మ రాజ్యమంటే ఇళ్లు కూలగొట్టడమా? ఎంతో మంది నిరుపేదలను కాంగ్రెస్ ప్రభుత్వం రోడ్డున పడేసింది. జూబ్లీహిల్స్‌లో కాంగ్రెస్‌కు కళ్లు బైర్లు కమ్మేలా కొడితేనే 6 గ్యారంటీలు వస్తాయి. కాంగ్రెస్ గెలిస్తే ఏమీ ఇవ్వకున్నా గెలిచామని, ప్రజలు తనకే ఓట్లు వేస్తారని సీఎం రేవంత్ అనుకుంటారు’అని కేటీఆర్ పేర్కొన్నారు. గలీజ్ మాటలు మాట్లాడే ముఖ్యమంత్రిని, ఇంత దివాళాకోరు సీఎంను ఎక్కడా చూడలేదని కేటీఆర్ ధ్వజమెత్తారు. కాంగ్రెస్ ప్రభుత్వం బస్తీ దవాఖాన వైద్యులకు జీతాలు కూడా చెల్లించలేని దుస్థితిలో ఉందని మాజీ మంత్రి హరీశ్‌రావు ఎద్దేవా చేశారు. ‘అధికారం చేపట్టిన వంద రోజుల్లో ఆరు గ్యారంటీలను అమలుచేస్తామని కాంగ్రెస్ నాయకులు వాగ్దానం చేశారు. ఏళ్లు గడుస్తున్నా నెరవేర్చలేదు. ఉప ఎన్నికల్లో మాగంటి సునీత గెలుపు ఖాయమే. భారీ మెజారిటీ కోసమే మేమంతా ప్రయత్నం చేస్తున్నాం. జూబ్లీహిల్స్ ఎమ్మెల్యేగా మూడుసార్లు గెలిచిన దివంగత మాగంటి గోపీనాథ్.. నియోజకవర్గ అభివృద్ధితో తనకంటు ప్రత్యేక ముద్ర వేసుకున్నారు. ఆయన ఆశయాలు నేరవేర్చాలన్నా, కాంగ్రెస్ ప్రభుత్వానికి బుద్ధిచెప్పాలన్నా బీఆర్ఎస్ అభ్యర్థిని భారీ మెజారిటీతో గెలిపించాలి’అని హరీశ్‌రావు కోరారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ అభ్యర్థి మాగంటి సునీత, నేతలు వద్దిరాజు రవిచంద్ర, తలసాని శ్రీనివాస్‌యాదవ్, సబితా ఇంద్రారెడ్డి, సునీతా లక్ష్మారెడ్డి, కౌశిక్ రెడ్డి, వేముల ప్రశాంత్‌రెడ్డి, ముఠా గోపాల్, మల్లారెడ్డి, వివేకానంద్‌గౌడ్, సుధీర్ రెడ్డి, తక్కళ్లపల్లి రవీందర్ రావు, దాసోజు శ్రవణ్, ఎర్రబెల్లి దయాకర్‌రావు, రెడ్యానాయక్, శ్రీనివాస్‌గౌడ్, విష్ణువర్ధన్ రెడ్డి, దాస్యం విజయ్ భాస్కర్, రావుల శ్రీధర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు. ఎస్పీఆర్ హిల్స్‌లో సోమవారం నిర్వహించిన జూబ్లీహిల్స్ బీఆర్ఎస్ కార్యకర్తల సమావేశంలో బీఆర్ఎస్ అభ్యర్థి, దివంగత మాగంటి గోపీనాథ్ సతీమణి సునీత తీవ్ర భావోద్వేగానికి గురయ్యారు. ఆమె ప్రసంగిస్తున్న సమయంలో తన భర్తను తలుచుకుని కన్నీరు పెట్టుకున్నారు. దీంతో ఒక్కసారిగా వేదికపై ఉన్న నాయకులు మౌనంగా ఉండిపోయారు. పక్కనే ఉన్న మాజీ మంత్రి సబితా ఇంద్రారెడ్డి సునీతను ఓదార్చారు. మీ అందరి పట్టుదల ఉత్సాహం చూస్తుంటే గెలుపు మనదే. మాగంటి కుటుంబానికి అండగా మనమందరం ఉందాం వారిని గెలిపించుకుందాం అని బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పిలుపునిచ్చారు.జూబ్లీహిల్స్ , ఎస్పీ ఆర్ హిల్స్ గ్రౌండ్ లో బి ఆర్ ఎస్ పార్టీ సమావేశం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ , మాజీ మంత్రి హరీష్ రావు లు హాజరయ్యారు. అనంతరం హరీష్ రావు మాట్లాడుతూ... ఒకప్పుడు తెలంగాణ అంటే పరిశ్రమలకు నిలయం అని, నేడు కాంగ్రెస్ పాలనలో తెలంగాణ రాష్ట్రం దివాలా తీసిందని, నవంబర్ లో జరగనున్న జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీని ఓడిస్తేనే 6 గ్యారంటీలు 420 హామీలు అమలు అవుతాయి. ఉప ఎన్నికల్లో మాగంటి సునీత ని గెలిపించుకునే బాధ్యత మనందరిది అన్నారు.అనంతరం మాగంటి సునీత మాట్లాడుతూ.. ఇంత మందిని నా కుటుంబ సభ్యులుగా పరిచయం చేసి మనతో గోపన్న లేకపోవడం బాధాకరం. నా జూబ్లీహిల్స్ ప్రజలను ఏనాడు వదలకుండా వారితోనే గోపన్న ఉన్నారు. మీ ఇంటి ఆడబిడ్డగా నన్ను ఆశీర్వదించాలని జూబ్లీహిల్స్ బిఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి మాగంటి సునీత గోపినాథ్ ప్రజలను కోరారు. 11 సంవత్సరాలుగా ఈ నియోజకవర్గంలో దివంగత నేత మాగంటి గోపీనాథ్ అనేక అభివృద్ధి పనులు, ప్రజలకు సేవ చేశారు. వారు ఇప్పుడు మన మధ్యలో లేకపోవడం బాధాకరం. వారి కుటుంబానికి పార్టీ ఎల్లప్పుడు అండగా ఉంటుంది అని మాజీమంత్రి, సనత్ నగర్ ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్ అన్నారు. ఈ కార్యక్రమంలో అన్ని డివిజన్ లో ఇన్చార్జీలు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, మాజీ ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, కార్పొరేటర్లు, ప్రజాప్రతినిధులు, నాయకులు తదితరులు పాల్గొన్నారుఓట్ల చోరీపై రాష్ట్ర ఎన్నికల ప్రధానాధికారికి బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఫిర్యాదు చేశారు.

# సాంకేతికతతో నూతన ఆవిష్కరణలు వస్తున్నాయి

హోం మంత్రి వంగలపూడి అనిత అన్నారు. మీడియాతో మాట్లాడుతూ.. రాష్ట్ర చరిత్రలో ఇదొక సువర్ణ అధ్యాయంగా అభివర్ణించారు. గూగుల్ డేటా సెంటర్ రాకతో ఉత్తరాంధ్ర ప్రపంచ పటంలో నిలవనుందన్నారు. గూగుల్ డేటా సెంటర్ ఏర్పాటుతో 1.88 లక్షల మందికి ఉపాధి లభించనుందని తెలిపారు. గతంలో సీఎం చంద్రబాబు హైదరాబాద్‌లో హైటెక్ సిటీ అభివృద్ధి చేశారని.. ప్రస్తుతం విశాఖను ఐటీ హబ్‌గా తీర్చిదిద్దబోతున్నారని అన్నారు. ఆనాడు హైదరాబాద్?కు మైక్రోసాఫ్ట్ తీసుకొచ్చారని.. ప్రస్తుతం విశాఖకు గూగుల్?ను తీసుకొస్తున్నారని పేర్కొన్నారు.సాంకేతికతతో నూతన ఆవిష్కరణలు వస్తున్నాయన్నారు. ఉత్తరాంధ్ర వాసిగా ఎంతో సంతోష పడుతున్నానని అన్నారు మంత్రి. విశాఖను ఐటీ హబ్‌గా మార్చుతున్న సీఎం చంద్రబాబుకు, ఐటీ మంత్రి లోకేష్‌కు ప్రత్యేకమైన ధన్యవాదాలు తెలియజేశారు. గూగుల్ డేటా సెంటర్ ఏర్పాటుకు విశేష కృషి చేసిన సీఎం చంద్రబాబు నాయుడు, మంత్రి లోకేష్‌కు విశాఖ ప్రజల తరపున కృతజ్ఞతలు తెలిపారు హోంమంత్రి అనిత.టెక్ ప్రపంచంలో ఏపీకి చారిత్రాత్మక రోజు అని ప్రభుత్వ విప్, గన్నవరం ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకట రావు అన్నారు. గూగుల్ క్లౌడ్?తో ఏపీ ప్రభుత్వం కొత్త అధ్యాయాన్ని ప్రారంభించిందని తెలిపారు. గూగుల్ ఆంధ్రప్రదేశ్?లో అడుగుపెట్టిందని.. డిజిటల్ ఇన్నోవేషన్, ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ రంగాల్లో కొత్త అధ్యాయమని పేర్కొన్నారు. గూగుల్ రావడం ఆంధ్రప్రదేశ్‌లో గేమ్ ఛేంజర్ కాబోతుందని అన్నారు. మైక్రోసాఫ్ట్ హైదరాబాద్ వచ్చిన తరువాత అనేక ఐటీ కంపెనీలు హైదరాబాద్‌కు క్యూ కట్టాయన్నారు. హైదరాబాద్‌ను స్వరూపం మార్చివేసిందని గుర్తుచేశారు. అదే విధంగా గూగుల్ రాకతో ఏపీలో కూడా ఐటీ రంగం మరింత ఊపు అందుకోనుందని యార్లగడ్డ వెంకటరావు ధీమా వ్యక్తం చేశారు.సంచలనంగా మారింది.దీంతో హర్యానా ప్రభుత్వం ఇప్పటికే బాధ్యులపై యాక్షన్ తీసుకుంటుంది. కాగా ఆయన ఆత్మహత్యపై దేశంలోని ప్రతిపక్ష నేతలు స్పందిస్తున్నారు. ఈ క్రమంలోనే లోక్‌సభ ప్రతిపక్ష నాయకుడు, కాంగ్రెస్ ఎంపీ రాహుల్ గాంధీ పురాణ్ కుమార్ కుటుంబాన్ని కలిశారు. అనంతరం ఆయనకు నివాళులు అర్పించారు. ఆ తర్వాత రాహుల్ గాంధీ మీడియాతో మాట్లాడుతూ.. “ఇది ఒక విషాదం. ఆయన ఒక ఐపీఎస్ అధికారి. హర్యానా సీఎం కుటుంబానికి న్యాయం చేస్తామని హామీ ఇచ్చారు.కానీ మూడు రోజులు గడిచినా ఎటువంటి చర్య తీసుకోలేదు. వై. పురాణ్ కుమార్ కు ఇద్దరు కుమార్తెలు ఉన్నారు. వారు తండ్రిని కోల్పోయి తీవ్ర ఒత్తిడిలో ఉన్నారు. ఐపీఎస్ అధికారి స్థాయిలో ఉన్న పూరన్ ఆత్మహత్య.. దేశవ్యాప్తంగా ఉన్న కోట్లాది మంది దళితులకు తప్పుడు సందేశం పంపుతుంది.” ఐపీఎస్ అధికారి “కుమార్తెలకు ఇచ్చిన నిబద్ధతను కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు నెరవేర్చాలి. వెంటనే ఆయన అంత్యక్రియలకు అనుమతించండి. ఈ నాటకాన్ని ముగించండి. పురన్ కుమార్ కుటుంబంపై ఒత్తిడి సృష్టిస్తున్న అధికారులు మీద వెంటనే చర్యలు తీసుకోండని ఈ సందర్భంగా రాహుల్ గాంధీ డిమాండ్ చేశారు.బీహార్ అసెంబ్లీ ఎన్నికలు సమీపిస్తున్న వేళ కాంగ్రెస్, రాష్ట్రీయ జనతా దళ్ (ఆర్జేడీ) కూటమిలో సీట్ల పంపకాల వివాదం తారాస్థాయికి చేరింది. ఇరు పార్టీలు తమ పట్టు వీడకపోవడంతో చర్చలు పూర్తిగా స్తంభించాయి. ఈ పరిణామాల మధ్య ఆర్జేడీ అధినేత లాలూ ప్రసాద్ యాదవ్ కొందరు అభ్యర్థులకు పార్టీ గుర్తులు పంపిణీ చేసి, అర్ధరాత్రి వాటిని వెనక్కి తీసుకోవడం తీవ్ర గందరగోళానికి దారితీసింది.

# విద్యుత్ ఉద్యోగుల ఆందోళనపై కూటమి ప్రభుత్వ మొండి వైఖరి తగదు

ప్రభుత్వం తన పట్టువిడుపులు ప్రదర్శించి, విద్యుత్ ఉద్యోగుల జాయింట్ యాక్షన్ కమిటీ (జేఏసీ)ని తక్షణమే చర్చలకు ఆహ్వానించాలని ఆమె డిమాండ్ చేశారు.ఈ సందర్భంగా షర్మిల మాట్లాడుతూ, “హక్కుల సాధన కోసం పోరాడుతున్న ఉద్యోగుల ఉద్యమాన్ని అణచివేయాలని చూడటం అత్యంత దారుణం. ఇది ప్రభుత్వ నిరంకుశ వైఖరికి నిదర్శనం” అని అన్నారు. ఇప్పటికే 58 సార్లు చర్చలు జరిపినా సమస్యను పరిష్కరించకుండా తాత్సారం చేస్తూ, 63 వేల మంది ఉద్యోగులను ప్రభుత్వమే పరోక్షంగా సమ్మె వైపు నెడుతోందని ఆమె ఆరోపించారు.ఉద్యోగులు చెబుతున్న 29 డిమాండ్లు పూర్తిగా న్యాయబద్ధమైనవని, వాటిని తక్షణమే అమలు చేయాలని షర్మిల ప్రభుత్వాన్ని కోరారు. ముఖ్యంగా, 25 ఏళ్లుగా పనిచేస్తున్న 27 వేల మంది కాంట్రాక్టు, ఔట్‌సోర్సింగ్ సిబ్బందిని సంస్థలో విలీనం చేయాలని, ఉద్యోగులు, పెన్షనర్లకు వారి కుటుంబ సభ్యులతో సహా అపరిమిత వైద్య విధానాన్ని అమలు చేయాలని ఆమె విజ్ఞప్తి చేశారు.అదేవిధంగా, 7500 మంది జూనియర్ లైన్‌మన్‌లకు పాత సర్వీసు నిబంధనలు వర్తింపజేయాలని, కారుణ్య నియామకాలను పాత పద్ధతిలోనే కొనసాగించాలని సూచించారు. ఉద్యోగులకు పెండింగ్‌లో ఉన్న 4 డీఏ/డీఆర్‌లను వెంటనే విడుదల చేయడంతో పాటు, విద్యుత్ శాఖలో ఖాళీగా ఉన్న పోస్టులను భర్తీ చేయాలని షర్మిల డిమాండ్ చేశారు. విద్యుత్ జేఏసీ చేస్తున్న ఈ ఆందోళనకు కాంగ్రెస్ పార్టీ పూర్తి అండగా నిలుస్తుందని ఆమె స్పష్టం చేశారు. ప్రయత్నాలకు భారత్ మద్దతుగా నిలుస్తుందని ప్రకటించారు. ‘రెండేళ్లకు పైగా నిర్బంధంలో ఉన్న బందీలందరి విడుదలను స్వాగతిస్తున్నాం. వారి స్వేచ్ఛ వారి కుటుంబాల ధైర్యానికి, అధ్యక్షుడు ట్రంప్ తీవ్రమైన శాంతి ప్రయత్నాలకు, ఇజ్రాయెల్ ప్రధాని నెతన్యాహూ బలమైన సంకల్పానికి ప్రతీకగా నిలుస్తుంది’అని ప్రధాని మోదీ ఎక్స్‌లో పేర్కొన్నారు. పశ్చిమాసియాలో శాంతిస్థాపనకు అధ్యక్షుడు ట్రంప్ చేస్తున్న చిత్తశుద్ధితో కూడిన ప్రయత్నాలకు తాము తోడుగా ఉంటామన్నారు. వాణిజ్యం, అరుదైన ఖనిజాలు, ఇంధన రంగాల్లో సహకారం బలోపేతానికి భారత్, కెనడాలు రోడ్ మ్యాప్ ఖరారు చేసుకున్నాయి. కెనడా విదేశాంగ మంత్రి అనితా ఆనంద్, భారత ప్రధాని నరేంద్ర మోదీ, విదేశాంగ మంత్రి ఎస్.జైశంకర్‌లతో చర్చలు జరిపారు. 2023లో సిక్కు ఉగ్రవాది హర్దీప్ సింగ్ నిజ్జర్ హత్యానంతరం రెండు దేశాల మధ్య దెబ్బతిన్న సంబంధాలను పునరుద్ధరించుకోవడమే లక్ష్యంగా ఆమె భారత్‌కు రావడం తెల్సిందే. రెండు దేశాల వ్యూహాత్మక ప్రాముఖ్యతలు, ప్రపంచ ఆర్థిక పరిణామాల ఆధారంగా వాణిజ్యం, పెట్టుబడుల రంగాల్లో సాధ్యమైనంత త్వరగా మంత్రుల స్థాయి చర్చలు ప్రారంభించాలని జై శంకర్, అనితా ఆనంద్ నిర్ణయించారు. ఈ సందర్భంగా కెనడా గడ్డపై ఖలిస్తానీ వేర్పాటువాదులు సాగిస్తున్న కార్యకలాపాలపై జై శంకర్ ఆందోళన వ్యక్తం చేశారు. రెండు పక్షాలు పరస్పర ఆందోళనలు, సున్నితమైన అంశాలపై నిర్మాణాత్మక, సమతుల్య భాగస్వామ్యాన్ని కొనసాగించేందుకు ఇరువురు నేతలు అంగీకారానికి వచ్చారు. ఈ మేరకు వారు ఒక సంయుక్త ప్రకటన విడుదల చేశారు. ‘భారత్, కెనడా ప్రధాన మంత్రులు నాలుగు నెలల క్రితం రెండు దేశాల సంబంధాల్లో కొత్త ఊపును తెచ్చేందుకు ప్రాధాన్యతలను నిర్దేశించారు. వాటికి అనుగుణంగా, ఉమ్మడి ప్రజాస్వామ్య విలువలు, సార్వభౌమాధికారం, ప్రాదేశిక సమగ్రతను పరిరక్షించుకుంటూ పరస్పర గౌరవం ఆధారంగా కొత్త రోడ్‌మ్యాప్‌పై ఏకాభిప్రాయానికి చేరుకున్నాం’అని ఆ ప్రకటనలో పేర్కొన్నారు. కెనడా యురేనియం సరఫరాదారులతో భారత అణు ఇంధన సంస్థ అధికారులు జరుపుతున్న చర్చలను ఇద్దరు నేతలు స్వాగతించారు. అంతకు ముందు, అనితా ఆనంద్ ప్రధాని మోదీతో భేటీ అయ్యారు. వాణిజ్యం, టెక్నాలజీ, ఇంధనం, వ్యవసాయం, ప్రజల మధ్య సహకారం పెంచుకునే అంశాలను మంత్రి అనితా ఆనంద్‌తో చర్చించినట్లు మోదీ ఎక్స్‌లో తెలిపారు. కెనడా ప్రధాని కార్నీతో చర్చలకు ఆసక్తితో ఎదురు చూస్తున్నానన్నారు.టెక్ దిగ్గజం గూగుల్ అనుబంధ సంస్థ రైడెన్‌తో ఏపీ ప్రభుత్వం కీలక ఒప్పందం కుదుర్చుకున్న విషయం తెలిసిందే.

# హిందూ, ముస్లిం అందరూ కలిసి హైదరాబాద్‌ను కాపాడుకోవాలి

సంచలన వ్యాఖ్యలు చేశారు.హైడ్రా బంద్ కావాలంటే మాగంటి సునీతమ్మ గెలవాలి, లేదంటే నేను ఇండ్లు కూలగొట్టినా నన్నే గెలిపించారు అని ఇంకా ఇండ్లు కులగొడుతాడని ఆరోపించారు. జూబ్లీహిల్స్ నియోజకవర్గం బీఆర్ఎస్ పార్టీ ముఖ్య కార్యకర్తల సమావేశంలో హరీశ్‌రావు పాల్గొని ప్రసంగించారు. ప్రభుత్వం ఆరు గ్యారంటీలు వంద రోజుల్లో అమలు చేస్తామని హామీలు ఇచ్చారు. బాండ్ పేపర్లు రాసి ఇచ్చారు.. వంద రోజులు కాదు, 7 వందల రోజులు దాటినా అమలు చేయడం లేదన్నారు. అందుకే వారికి ఎన్నికల్లో సురుకు తగలాలని ప్రజలు కోరుతున్నట్లు చెప్పారు. పార్టీ చిత్తు చిత్తుగా ఓడితే కనువిప్పు కలుగుతుందని రాష్ట్ర ప్రజలు చూస్తున్నారని, లేకుంటే ఆరు గ్యారెంటీలు ఎగ్గొట్టినా, హామీలు అమలు చేయకపోయినా, హైడ్రా పేరిట పేదల ఇండ్లు కూల్చినా నాకే ఓటు వేశారు అని అంటారు.. అని విమర్శలు గుప్పించారు.ఉద్యోగాలు రావాలన్నా, పింఛన్లు రావాలన్నా, పథకాలు అమలు కావాలన్నా, హైడ్రా ఆగాలన్నా బీఆర్ఎస్ పార్టీ గెలవాలి, మాగంటి సునీతా గెలవాలన్నారు. ఇది ఆమె గెలుపు మాత్రమే కాదు.. తెలంగాణ ప్రజల గెలుపు, హైడ్రా బాధితుల గెలుపు, మహాలక్ష్మి రాని అక్కా చెల్లెల్ల గెలుపు, పింఛన్లు రాని అవ్వాతాతల గెలుపు, నిరుద్యోగుల గెలుపు.. అని చెప్పారు. రేవంత్ ఓడినా ఆయన సీఎం పదవి పోదు, ప్రభుత్వం పోదు.. కానీ వారికి అర్థం కావాలి.. అని ప్రజలకు సూచించారు. హిందూ, ముస్లిం అందరూ కలిసి హైదరాబాద్‌ను, తెలంగాణను కాపాడుకోవాలని పిలుపునిచ్చారు.

## ఢిల్లీ పర్యటనలో సీఎం మరియు లోకేష్‌తో ఎమ్మెల్యే బొజ్జల సుధీర్ రెడ్డి

శ్రీకాళహస్తి, గాయత్రి వార్తలు:
రిపోర్టర్ : మునిరత్నం



ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, రాష్ట్ర ఐటీ మరియు పట్టణాభివృద్ధి శాఖ మంత్రి నారా లోకేష్ తో కలిసి శ్రీకాళహస్తి శాసనసభ్యులు బొజ్జల సుధీర్ రెడ్డి ఢిల్లీ పర్యటనలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఢిల్లీలోని తాజ్ మాన్ సింగ్ హొటల్‌లో గూగుల్ కంపెనీ ప్రతినిధులతో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, మంత్రి నారా లోకేష్ చర్చలు జరిపారు. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వంతో గూగుల్ సంస్థ మధ్య కీలకమైన అవగాహన ఒప్పందం (%మీఖ%) కుదిరింది. గతంలో హైటెక్ సిటీ రూపకల్పనతో హైదరాబాద్‌ను ప్రపంచ పటంలో నిలిపిన చంద్రబాబు నాయుడు, ఇప్పుడు విశాఖపట్నంలో గూగుల్ కంపెనీ పెట్టుబడులతో నవ్యాంధ్రను అంతర్జాతీయ స్థాయిలో నిలబెట్టే చారిత్రాత్మక నిర్ణయం తీసుకున్నారని బొజ్జల సుధీర్ రెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమంలో పార్లమెంట్ సభ్యులు, ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

## ఓట్ చర్ గద్దిచోడ్ పై ప్రజాభిప్రాయ సంతకాల సేకరణ కార్యక్రమం

శ్రీకాళహస్తి : గాయత్రి వార్తలు
రిపోర్టర్ : మునిరత్నం



శ్రీకాళహస్తిలో మండలం,వాంపల్లి గ్రామం నందు పిసిసి అధ్యక్షురాలు వైఎస్ షర్మిల మరియు డిసిసి అధ్యక్షులు బాలగురవం బాబు ఆదేశాల మేరకు ఓట్ చొర్ గద్దిచోడ్ కార్యక్రమంపై ప్రజాభిప్రాయ సంతకాల సేకరణ కార్యక్రమం ని శ్రీకాళహస్తి నియోజకవర్గ సమన్వయకర్త తలపా దామోదరం రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగినది. ఈ సందర్భంగా దామోదరం మాట్లాడుతూ భారతదేశంలో ప్రజాస్వామ్యం వర్ధిల్లాలి అంటే ఎలక్షన్ కమిషన్ ఆఫ్ ఇండియా ప్రధాన భూమిక పోషిస్తుంది అని ఇంతటి స్వాతంత్ర్య ప్రతిపత్తి కలిగినటువంటి సంస్థలే ఓట్ల అవకతవకులకు పాల్పడుతుంటే భారతదేశంలో ప్రజాస్వామ్యం అభాసు పాలవుతుంది అని రాబోవు రోజుల్లో ఇటువంటి అవకతవకలు జరగకుండా ప్రజల్లో చైతన్యం నింపడం కొరకు కాంగ్రెస్ పార్టీ మరింత తీవ్ర స్థాయిలో ఓట్ చొర్ గద్దిచోడ్ కార్యక్రమంను ప్రజల్లోకి తీసుకువెళుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా కిసాన్ కాంగ్రెస్ అధ్యక్షులు జనార్దన్ రెడ్డి, శ్రీకాళహస్తి మండల అధ్యక్షులు సురేందర్ రెడ్డి, శ్రీకాళహస్తి పట్టణ యువజన అధ్యక్షులు ఆంటోనీ, శ్రీకాళహస్తి మండలం యువజన అధ్యక్షులు నవీన్,చరణ్ తదితరులు పాల్గొన్నారు.

## కార్తీకమాసంలో భక్తుల సౌకర్యార్థం కీలక మార్పులు

శ్రీకాళహస్తి, గాయత్రి వార్తలు:
రిపోర్టర్ : మునిరత్నం



శ్రీకాళహస్తి దేవస్థానం నందు ఈ కార్తీక మాసంలో భక్తులు అధిక సంఖ్యలో రావడం జరుగుతుంది కనుక భక్తుల సౌకర్యార్థం కొన్ని సులభమైన అవకాశాలు భక్తులకు ఇవ్వడమైనదని కార్యనిర్వహణ అధికారి అయిన బాపిరెడ్డి తెలియజేశారు. అందులో ప్రధాన అంశాలు ఏంటంటే 20-10-2025 నుండి శ్రీ స్వామి అమ్మవార్లకు మహన్యాస పూర్వక ఏకాదశ రుద్రాభిషేకం, ఏకాదశి రుద్రాభిషేకం మరియు మృత్యుంజయ స్వామి వారికి అభిషేకం చేసుకోదలచిన భక్తులకు సులభ విధానంలో అభిషేక టికట్లను అందజేయాలనే ఆలోచనతో ఈ అధికారిక వెబ్సైట్ ద్వారా భక్తులు (https://www.aptemples.org) ఆన్లైన్లో నమోదు చేసుకుని, ఆ టికెట్ మరియు ఆధార్ కార్డుని క్యూ లైన్లలో చూపించి, స్వామి, అమ్మవార్ల అభిషేకాల్లో పాల్గొనవచ్చని తెలియజేశారు. అంతేగాని ఈ కార్తీకమాసంలో ఆలయ కౌంటర్ నందు అభిషేకానికి సంబంధించి ఎటువంటి టికెట్లు అనేవి ఇవ్వబడవని తెలియజేసారు. కనుక భక్తులు ఇబ్బంది పడకుండా ఆన్లైన్ లోనే టికెట్లు తీసుకుని అభిషేకాలలో పాల్గొనవచ్చును తెలియజేశారు. కనుక అవకాశాన్ని భక్తులు తప్పక ఉపయోగించుకోవలసినదిగా మీడియా ద్వారా భక్తులను కోరడమైనదన్నారు.

**అభిషేక సమయాలు**

1) శ్రీ స్వామి అమ్మవార్ల అభిషేకములు ఉ. గం.5.00 ని.లకు మరియు ఉ. గం 6.00 ని.లకు,
2) మహన్యాస పూర్వక ఏకాదశ రుద్రాభిషేకం సా.గం. 3.30 ని.లకు
3) శ్రీ మృత్యుంజయ స్వామి వారి అభిషేకం ఉ.గం. 9.00 ని.లకు జరుగును.

# ఎక్కడున్నావమ్మా తెల్ల బంగార మా....?

- పత్తి రైతుల కష్టాన్ని ఉద్చేసిన అధిక వర్షాలు...
- తెల్ల బంగారంపై పెట్టుకున్న ఆశలు అడి ఆ శలయ్యాయి
- తీవ్ర నిరాశకు గురవుతున్న పత్తి రైతులు
- కనీసం పెట్టుబడి రాని వైనం
- ప్రభుత్వ సహాయం కోసం ఎదురుచూస్తున్న రైతన్నలు



గాయత్రి వార్తలు:
ఇటీవల కురిసిన భారీ వర్షాల కారణంగా పుల్కల్ ఉమ్మడి మండలంలో పెద్ద ఎత్తున పత్తి పంటలు దెబ్బతిన్నాయి వ్యయ ప్రయాసలకు ఓర్చి వేలకు వేలు పెట్టుబడులు పెట్టిన రైతు లకు పంటలు చేతికి వచ్చే దశలో ప్రకృతి వికృత రూపం దాల్చి కాయ కష్టం మొత్తాన్ని ఉ ద్చేసింది దీంతో ఉమ్మడి మండలంలో సుమారు 50 కోట్ల కు పైగా నష్టం వాటిల్లింది ఉమ్మడి మండలంలో ప్రధాన పంటలైన వారి పత్తి ఈ రెండు పంటలే ప్రధాన పంటలు కావడంతో రైతన్నలు పంట సాగు కోసం వడ్డీ వ్యాపారుల వద్ద అధిక వడ్డీలకు రుణాలు తెచ్చి భూములను కౌలుకు తీసుకొని అందులో పంటలను సాగు చేసినప్పటికీ పంటలు చేతికి వచ్చే సమయంలో ఒక్కసారిగా వరుణుడు తమ ప్రతాపం చూపడంతో చేతికి వచ్చిన పంటలు పూర్తిగా నీటిలో మునిగి పోవడంతో రైతన్నలు కన్నీరు మున్నీరు అవుతున్నారు అటు పంట సాగు కోసం తెచ్చిన అప్పులు ఎలా తీర్చాలో అర్థం కాక రైతులకు కంటినిండా నిద్రలేక రైతులు తీవ్ర అస్తవ్యస్తాల కు గురవుతున్నారు పత్తి చేలల్లో భారీగా వర్షపు నీరు నిలవడంతో పత్తి పంట రంగు మారిపోయింది అంతేకాకుండా పత్తి చెట్టుకు కాసిన కాయల్లో నుంచి సగం కాయలు పూర్తిగా కుళ్ళి పోయాయి ఉన్న అరకొర కాయలు కూడా తెలుపు రంగులో ఉండే పత్తి నలుపు రంగులోకి మారిపోయింది రంగు మారిన పత్తిని కొనేందుకు వ్యాపారస్తులు ముందుకు రావడం లేదు దీంతో రైతన్నలు ఏమి చేయాలో అర్థం కాక పోవడం ఒక ఎత్తు అయితే పంట సాగు కోసం తెచ్చిన అప్పులు రెట్టింపు కావడంతో ఆ అప్పులను ఎలా తీర్చాలో రైతులకు ప్రశ్నార్థకంగా మారింది కావున ప్రభుత.....త్వం వెంటనే స్పందించి నష్టపోయిన రైతులను గుర్తించి ప్రభుత్వం ద్వారా వారికి ఆర్థిక సాయం అందించి ఆదుకునే అవసరం ఎంతైనా ఉంది లేనియెడల తమకు మరణమే శరణ్యమని పలు గ్రామాల రైతులు కన్నీరు మున్నీరు అవుతున్నారు మరోవైపు కాస్తో కూస్తో కొద్దిపాటి వరి పొలం ఉండడంతో ఆ వరి పంట కూడా రేపో మాపో చేతికి వస్తుందనుకున్న సమయంలో అధిక వర్షాల వల్ల అట్టి వరి పంట గింజలు నేలరాలిపోయాయి మరికొంతమంది వరి పొలాలు పూర్తిగా నీడ మునిగిపోయి అట్టి నీటిలోనే వరి పంట కుళ్ళిపోయింది దీంతో ఆయా గ్రామాల రైతులు తమ కళ్ళముందే తమ పంటలు ఇలా చెడిపోవడంతో ఏమి చేయాలో అర్థం కాక తమ బాధలను ఎవరికీ చెప్పుకోవాలో తెలియక దిక్కుతోచని స్థితిలో రైతన్నలు పడ్డారు ఇప్పటికైనా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం రైతుల పట్ల ప్రత్యేక శ్రద్ధ వహించి నష్టపోయిన పంటలను గుర్తించి



రైతులకు నష్టపరిహారం అందించి ఆదుకోవాలని పలు గ్రామాల రైతులు కోరుతున్నారు లేనియెడల పురుగుల మందులే పాయాసం అనుకోని ఆత్మహత్యలకు పాల్పడడం ఖాయమని పలు గ్రామాల రైతులు అంటున్నారు ఇప్పటికైనా వ్యవసాయ శాఖ అధికారులు అన్ని గ్రామాల్లో తిరిగి నష్టపోయిన పంటలను గుర్తించి అట్టి రైతులకు నష్టపరిహారం అందించే విధంగా చూడాలని పలు గ్రామాల రైతులు కోరుతున్నారు.

# టీపీసీసీ ఎస్సీ సెల్ రాష్ట్ర కన్వీనర్ గద్దల రమేష్ కు సన్మానం

- కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా సన్మానం



గాయత్రి వార్తలు:
పాల్వంచ :భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కొత్తగూడెం నియోజకవర్గం పాల్వంచ పట్టణం అంబేత్కర్ సెంటర్ వజ్ర హొటల్ నందు నూతనంగా టీపీసీసీ రాష్ట్ర ఎస్సీ సెల్ కన్వీనర్ గా నియమితులైన గద్దల రమేష్ కు కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో సోమవారం సోమవారంఘనంగా సన్మానం చేయడం జరిగింది ఈ కార్యక్రమములో కాంగ్రెస్ రాష్ట్ర సీనియర్ నాయకులు ఏడవల్లి కృష్ణ, పిసిసి జనరల్ సెక్రెటరీ నాగ సీతారాములు, సీనియర్ కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు కోనేరు సత్యనారాయణ, యూత్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు చీకటి కార్తీక్ మాట్లాడుతూ గద్దల రమేష్ నిత్యం కాంగ్రెస్ పార్టీ కోసం కష్టపడి పనిచేశాడు, పార్టీ కోసం అనునిత్యం ప్రజల మధ్య ఉంటూ ప్రజల సమస్యలు తెలుసుకొని వారి సమస్యల పరిష్కారానికి కృషిచేసేవారు,గతంలో పాల్వంచ మండల అధ్యక్షులుగా కూడా కాంగ్రెస్ పార్టీ ప్రతి ఒక్క కార్యక్రమములో చురుకుగా పాల్గొనేవారు సభ్యత్వ నమోదు కార్యక్రమములో పాల్వంచ మండలంలో అత్యధికంగా సభ్యత్వ నమోదు చేసిన ఘనత రమేష్ కి దక్కింది,అదే విధంగా రాహుల్ గాంధీ చేపట్టిన జోడో యాత్ర లో కూడా పాల్వంచ నుండి ప్రజలను అత్యధికంగా పాల్గొన్నారు అనేక కార్యక్రమాలలో రమేష్ తన యొక్క సత్త చాటుకుంటూ కాంగ్రెస్ పార్టీకి కట్టుబడి ముందుకెళ్లారు రమేష్ రాబోవు రోజుల్లో మరెన్నో పదవులు అదిరొష్టించాలని కోరారు ఈ కార్యక్రమములో పాల్వంచ పట్టణ అధ్యక్షులు నూకల రంగారావు, ఎల్ డి ఎం కోఆర్డినేటర్ బద్ది కిషోర్ ఎస్టీ సెల్ జిల్లా ప్రధాన కార్యదర్శి దేవిలాల్ యూత్ కాంగ్రెస్ జనరల్ సెక్రెటరీ అశోక్ కాంగ్రెస్ జిల్లా నాయకులు,కొమ్రరాజు విజయ్, ఓబిసి మండల అధ్యక్షులు సోమయ్య, రాము నాయక్, ఐ ఎన్ టి యు సి బాలు నాయక్, యూత్ కాంగ్రెస్ సోమిశెట్టి భార్గవ్, కొత్తపల్లి సోమయ్య, గొడ్ల మోహన్రావు, దండోరా శ్రీను, కటుకూరి శేఖర్, జయరాజు, రవికుమార్, యాకన్న, సందీప్, సదా,ప్రవీణ్, ఇమాన్యుల్, లాల్ సింగ్, స్వాతి రెడ్డి, దమ్మపేట, అశ్వరావుపేట, అన్నపురెడ్డిపల్లి ములకలపల్లి, కొత్తగూడెం పాల్వంచ, సుజాతనగరం మండల అధ్యక్షులు తదితరులు పాల్గొన్నారు

# "ఆరోగ్య మహిళ" పరీక్షలు సద్వినియోగం చేసుకోవాలి

- జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి





గాయత్రి వార్తలు:
జిల్లాలోని అన్ని ప్రభుత్వ ఆసుపత్రులు, ఆరోగ్య కేంద్రాల్లో "ఆరోగ్య మహిళ" కార్యక్రమం ద్వారా నిర్వహిస్తున్న ఉచిత వైద్య పరీక్షలను మహిళలు సద్వినియోగం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి సూచించారు.నగరంలోని సప్తగిరి కాలనీ అర్బన్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని సందర్శించి ఆరోగ్య మహిళ కార్యక్రమాన్ని పరిశీలించారు. ఆరోగ్య మహిళ పరీక్షలు చేయించు కుంటున్న మహిళలతో మాట్లాడి ఉచిత పరీక్షల గురించి మరింత మందికి తెలియజేయాలన్నారు.ఆరోగ్య మహిళ పరీక్షల రికార్డు పరిశీలించారు. రక్తపోటు, షుగర్ వ్యాధిగ్రస్తుల వివరాలను పక్కాగా నమోదు చేసి వారికి ప్రతి నెలా మందులు అందజేయాలనీ అన్నారు. ప్రయివేటు స్టోర్స్ లభించే అన్ని మందులు ప్రభుత్వ ఆసుపత్రి లో ఉచితంగా అందజేస్తారనే విషయం ప్రజలకు అవగాహన కల్పించాలని ఆదేశించారు.ఆరోగ్య మహిళ హెల్త్ క్యాంపులలో రీస్క్రీనింగ్ పూర్తి చేయాలన్నారు. గర్భిణీలకు సిజేరియన్ కాన్పు వల్ల కలిగే సమస్యలను వివరించి సాధారణ డెలివరీలకు ప్రోత్సహించాలన్నారు. గర్భిణీలకు క్రమం తప్పకుండా బరువు తూస్తూ హేమోగ్లోబిన్ పరీక్ష చేయాలన్నారు. హెచ్ బి తక్కువ ఉన్న మహిళలకు ఐరన్ మాత్రలు అందజేయడంతో పాటు పోషకాహారం సూచించాలని తెలిపారు.అనంతరం ఆరోగ్య మహిళ పరీక్షల్లో భాగంగా ఈ ఆరోగ్య కేంద్రం ఆవరణలో ప్రతిమ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన మొబైల్ వాహనంలో 2డి ఎకో, ఎక్సరే, మమ్మోగ్రఫి పరీక్షల తీరును కలెక్టర్ పరిశీలించారు.ఈ కార్యక్రమంలో వైద్య శాఖ ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ సనా, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

# పుల్కల్ మండలం లో రోడ్ల పరిస్థితి అద్వానం.

గాయత్రి వార్తలు:
పుల్కల్ మండలంలోని వివిధ గ్రామాలలో మరి మెయిన్ రోడ్ల పరిస్థితి అధ్వానంగా తయారయింది గత సంవత్సరం నుండి మండల ఆఫీసుకు కూతవేటి దూరంలో పుల్కల్ మండల కేంద్రంలో మెయిన్ రోడ్డు సిసి రోడ్డుగా చేసి కొద్ది దూరం విడిచిపెట్టడం వలన మొత్తం బురద బురదగా చిత్తడి చిత్తడిగా తయారయింది పట్టించుకునే అధికారులు ఇప్పటివరకు లేరు గొంగులూరు గంగోజిపేట మధ్యలో చెరువు కట్ట మెయిన్ రోడ్డు గుంతలు గుంతలుగా తయారు అయింది అలాగే ముద్దాయి పేట్ నుండి పోచారం వెళ్లే మెయిన్ రోడ్ బి ఆర్ ఎస్ మండల ప్రెసిడెంట్ ఇంటి ముందడ నుండి గుంతల మయమే కాక బురద బురద అవడం వలన అటువైపు వెళ్లే ప్రయాణికులు బైకులు ఎంతోమంది -అబురుధ లో పడిపోవడం జరిగింది అయినా మండలంలోని రోడ్డు భవనాల అధికారులు ఇప్పటివరకు పట్టించుకోకపోవడం అధికార పార్టీ నాయకులు ఇప్పటివరకు ప్రపోజల్



# అడవికి చెదపురుగులు కలప వ్యాపారాలు.





- మామూళ్ల మత్తులో అధికారులు..
- అంతరించిపోతున్న అడవులు

గాయత్రి వార్తలు

పర్యావరణానికి మూలాధారమైన అడవిని కాపాడాల్సిన అధికారులు మామూళ్ల మత్తులో మునిగిపోతుండడంతో పచ్చని అడవి తల్లి కాస్త అంతమయ్యే పరిస్థితి కనిపిస్తుంది. జేబులు నింపుకునేందుకు అక్రమార్కులు అడవి నుండి కలపను తీసుకువచ్చి వ్యాపారులకు అందజేయడం వ్యాపారులు వాటిని తొక్క తీసి ఇతర ప్రాంతాలకు తరలించి తమ గల్లా పెట్టెలు నింపుకుంటూ అడవి తల్లికి గుండెల్లో గుడ్డలు వేటు వేస్తున్నారనడానికి నిదర్శనాలు ఎన్నో.అనకాపల్లి జిల్లా మాడుగుల మండలం లో ముకుందపురం కర్రల వే బ్రిడ్జి కాటా ఓనర్ కర్రల వ్యాపారి గిరి ఆధ్వర్యంలో అనేకమందిని వ్యాపారులుగా మార్చుకొని అడవి కర్రలను గ్రామంలోని కర్రల పేరుతో వందలాది లారీలు జిల్లాలో దాటించి పేపర్ మిల్లులకు రవాణా చేస్తూ తన ఖజానా నింపుకుంటున్నారని బహిరంగంగా ఆరోపణలు లేకపోలేదు. అటవీ కలప అక్రమ వ్యాపారి గిరి ని ఈ అడవి కర్ర ఎలా కొనుగోలు చేస్తున్నారని, అనుమతులు ఉన్నాయా అని ప్రశ్నించగా, మాకు అనుమతులు అవసరం, అటవీ శాఖకు, రెవెన్యూ అధికారులకు పోలీసులకు, ప్రముఖ పాత్రికేయులకు సైతం నెల మేము కట్టుబడి కడతాము మాకెందుకు అనుమతులు, మమ్మల్ని అడిగేది ఎవరు? అందరి సహాయ సహకారాలు మాకు ఉంటాయి, మీరు విలేఖరి అయితే విలేకరుల సంఘ నేతలు మీకు ఫోను చేస్తారు వారితో మాట్లాడుతారా అంటూ నిర్లక్ష్యంగా సమాధానం ఇవ్వడమే కాకుండా విలేకరుల పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరించిన సంఘటనలు లేకపోలేదు.నా వ్యాపారానికి ఏటువంటి ఆటంకం కలగకుండానేను అన్ని శాఖల అధికారులకు, స్థానికంగా ఉండే ఉన్న వాచరు నుండి జిల్లా స్థాయి అటవీ ,పోలీస్ శాఖకు నేను నెల మామూలు ఇస్తున్నాను. వారి సమక్షంలో నే వ్యాపారం చేస్తున్నాను, మాడుగుల పోలీస్ స్టేషన్, పవర్ స్టేషన్,కూడా నేను మంత్లీ ఇస్తూ అందరికీ తెలిసే నా కర్రల వ్యాపారం చేస్తున్నానని బహిరంగంగా చెబుతున్నారంటే పరిస్థితి ఎంత దారుణంగా ఉందో ఇట్టే అర్థమవుతుంది. అవినీతి అక్రమాలను అరికట్టాల్సిన అధికారులు పాత్రికేయులు, అడవిని రక్షించాల్సిన అటవీ శాఖ అధికారులు మామూళ్ల మత్తులో మునిగిపోయి అక్రమ వ్యాపారాలకు సహకరిస్తుండడంతో వీరి వ్యాపారం మూడు పువ్వులు ఆరు కాయలుగా విరాజిల్లుతోందనడానికి ఇవే నిదర్శనాలుగా చెప్పవచ్చు. ఇప్పటికైనా అధికారులు స్పందిస్తారో లేక ఈ అక్రమ వ్యాపారికి సహకరిస్తారో వేచి చూడాల్సిందే.

# అన్న క్యాంటీన్లో నాణ్యమైన భోజనం అందించాలి

గాయత్రి వార్తలు

పేదవాడి కడుపు నింపేందుకు ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన అన్న క్యాంటీన్ లో నాణ్యమైన ఆహారం ప్రజలుకు అందించకపోతే సహించేది లేదని మున్సిపల్ చైర్మన్ అబ్దుల్ గఫార్ అన్నారు.అన్నా క్యాంటిన్ నందు టిఫిన్ లో సాంభార్ బాగలేదని ప్రజల ఫిర్యాదు మేరకు మంగళవారం తీగలగొందిలో గల అన్న క్యాంటిన్‌ను మున్సిపల్ చైర్మన్ ఆకస్మికంగా తనిఖీ చేశారు.ఈ సందర్భంగా చైర్మన్ అబ్దుల్ గఫార్ ఎంతమందికి టోకెన్లు ఇస్తున్నారు, భోజనం నాణ్యత ఎలా ఉంది, ఏమైనా లోపాలున్నాయా వంటి వివరాలను నిర్వాహక సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు.అందరితో పాటు కలిసి టిఫిన్ నాణ్యతను పరిశీలన చేసి అసంతృప్తి వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా చైర్మన్ అబ్దుల్ గఫార్ మాట్లాడుతూ మధ్యాహ్నం భోజనంలో అన్నం గట్టిగా ఉంటుందని, సాంబార్ పలుచగా ఉన్నాయని ఫిర్యాదులు వచ్చాయని, ప్రజలకు రుచికరమైన భోజనాన్ని అందించకపోతే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు.నాణ్యత లోపం లేకుండా చూడాలని నిర్వాహకులను సూచించారు. భోజనాలు,టిఫిన్‌లో నాణ్యత పాటించకపోతే ఉన్నతాధికారులకు తెలిపి కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.అన్న క్యాంటిన్ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచాలని నిర్వాకులకు సూచించారు.

# 2029లో దద్దాలే వైసీపీ ఎమ్మెల్యే అభ్యర్థి

- కనిగిరి వైసీపీ ఇంచార్జి మార్పు ఊహగనాలే
- ఓడినాకూడ కార్యకర్తలకు అండగా నిలబడిన దద్దాల
- అన్నా అంటే ఆదుకునేగుణమున్న నాయకుడు
- పార్టీ కార్యక్రమాలను ప్రజలల్లోకి విస్తృతంగాతీసుకెళ్లిన దద్దాల
- పార్టీ పిలుపుమేరకు కూటమి ప్రభుత్వానికి వ్యతిరేకంగా అనేక కార్యక్రమాలు చేసిన దద్దాల

గాయత్రి వార్తలు

కనిగిరి నియోజకవర్గంలో వైసీపీ నాయకులు కొందరు పనిగట్టుకొని వైసీపీ కార్యకర్తలల్లో కొత్త అలజడి సృష్టిస్తున్నారు.ఇటీవల అధిష్టానం రాష్ట్రములోని కొన్ని నియోజకవర్గాలలో ఇంచార్జిలను మార్చింది.కనిగిరినియోజకవర్గంలో కూడ ప్రస్తుత వైసీపీ ఇంచార్జి దద్దాల నారాయణ యాదవ్ ను మారుస్తున్నారని ప్రచారం జరుగుతుంది. ఈ ప్రచారాన్ని ఆపార్టీ కి చెందిన జిల్లా నాయాలు ఈపాటికే ఖండించారు.ప్రస్తుత సమాచారం ప్రకారం దద్దాల నారాయణను మార్చే ఆలోచనలో అధిష్టానం లేనట్లు తెలుస్తుంది. అంతే కాదు 2029 ఆయనే వైసీపీ ఎమ్మెల్యే అభ్యర్థని జిల్లా పార్టీ నాయకులు గంటాపదంగా చెబుతున్నారు. రాజకీయలలో యువతకు అవకాశాలు ఇవ్వాలనే ఉద్యేశంతోపాటు సామాజిక అంచనాలతో 2024లో బిసి సామాజిక వర్గానికి చెందిన హనుమంతునిపాడు జడ్పిటిసి దద్దాల నారాయణ యాదవ్ ను కనిగిరి వైసీపీ ఎమ్మెల్యే అభ్యర్థిగా అధిష్టానంనిలిపింది. కొన్ని నాటకీయ పరినామాలమధ్య ఆయన ఓటమిని చవిచూడాల్సివచ్చింది.ఆయన ఓడినాకూడ మనో దైర్యంతో అధిష్టానం ఆదేశాల ప్రకారం కార్యకర్తలకు భరోసా కలిపిస్తూ అండగా నిలబడ్డాడు. పార్టీ పిలుపు మేరకు ప్రస్తుత కూటమి ప్రభుత్యానికి వ్యతిరేకంగా అనేక కార్యక్రమాలుచేపట్టి విజయవంతం చేయడమే కాకుండ మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి మన్నలను పొందారు. కార్యకర్తలు అన్నా అంటే ఆదుకునే గుణమున్నా నాయకుడిగా దద్దాల పేరు సంపాదించుకున్నారు. స్థానికంగాఉంటకార్యకర్తలకు అండగా ఉంటున్నా నాయకుడిని ఇంచార్జినుంచి



తప్పిస్తున్నారనే ప్రచారాన్ని వైసీపీ నాయకులతోపాటు కార్యకర్తలు జిర్నించుకోలేకపోతున్నారు. పార్టీలోఉంటు కూటమినాయకులుతో చేతులు కలిపి దద్దాలపై చెడు ప్రచారం చేస్తున్నవారిపై జిల్లా అధ్యక్షులు క్రమశిక్షణ చర్యలు తీసుకోవాలని కనిగిరి నియోజకవర్గం పార్టీ కార్యకర్తలు కోరుతున్నారు

# జీఎస్టీ సూపర్ సేవింగ్స్ పై అవగాహన

గాయత్రి వార్తలు



పొన్నలూరు మండల పరిషత్ కార్యాలయంలో, జీఎస్టీ కార్యక్రమాలు సంబంధించి సూపర్ జీఎస్టీ సూపర్ సేవింగ్స్ పై అవగాహన కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో ఎంపీడీవో మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వము జీఎస్టీ ధరలు తగ్గించిన తర్వాత ప్రజలకు సిమెంట్, బ్రిక్స్,టింబర్ ఇతర కన్స్ట్రక్షన్ మెటీరియల్ పై మరింత డబ్బు ఆదా అవుతుందని,కొనుగోలు శక్తి పెరిగిందని అవగాహన కల్పించడమైనది. జీఎస్టీ 2.0 ద్వారా ప్రజలకు ఇంటి నిర్మాణ ఖర్చులు తగ్గుతున్నాయని,మరింత మంది సొంత ఇంటి కల నెరవేరుతుందని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో యం.పి.డి.ఓ డా?పి.సుజాత , ఏ.ఓ వెంకటేశ్వర్లు,ఏ.ఇ.పి.ఆర్.కోటేశ్వరరావు,డిప్యూటీ యం.పి.డి.ఓ శ్రీకాంత్ ,హౌసింగ్ సూపర్‌వైజర్ సుధీర్ , పొన్నలూరు నీటి వినియోగదారుల సంఘం అధ్యక్షులు మండవ ప్రసాద్ ,పొన్నలూరు పంచాయతీ కార్యదర్శి నారాయణ , పంచాయతీ కార్యదర్శులు,కాంట్రాక్టర్లు పల్లపోతు రమేష్ ,, కొండా రెడ్డి ,యజమానులు పాల్గొన్నారు.

# గూగుల్ క్లౌడ్ సంస్థ రాక రాష్ట్ర సర్వతోముఖాభివృద్ధికి మైలురాయి

- యువతకు 2 లక్షల ఉద్యోగాలు
- 1.33 లక్షల కోట్ల పెట్టుబడులు
- కావలి ఎమ్మెల్యే కావ్య క్రిష్ణారెడ్డి

కావలి : గాయత్రి వార్తలు
కిషోర్ రిపోర్టర్ దాసరి

రాష్ట్ర సర్వతోముఖాభివృద్ధికి గూగుల్ క్లౌడ్ సంస్థ రాక మైలురాయిగా నిలుస్తుందని కావలి ఎమ్మెల్యే కావ్య క్రిష్ణారెడ్డి మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. రాష్ట్ర సర్వతోముఖాభివృద్ధి కోసం ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఐటీ మంత్రి నారా లోకేష్ అహర్నిశలు శ్రమిస్తున్నారని తెలిపారు. గత 12 నెలలుగా లోకేష్ చేసిన కృషి ఫలితంగా రూ. 1.33 లక్షల కోట్ల పెట్టుబడులతో పాటు 2 లక్షల ఉద్యోగాలను సృష్టించే గూగుల్ క్లౌడ్ సంస్థను రాష్ట్రానికి తీసుకురావడం చారిత్రాత్మక విజయం అని అన్నారు. దేశంలోనే తొలిసారి 15 బిలియన్ డాలర్ల ఎఫ్ఐ పెట్టుబడులు సాధించడం ఆంధ్రప్రదేశ్‌కు గర్వకారణమని పేర్కొన్నారు. హైదరాబాద్‌లో మైక్రోసాఫ్ట్ రాక టెక్ రంగానికి గేమ్ చేంజర్‌గా మారినట్లే, విశాఖలో గూగుల్ క్లౌడ్ రాక రాష్ట్ర భవిష్యత్తు రూపురేఖలను మార్చబోతుందని ఎమ్మెల్యే స్పష్టం చేశారు. అభివృద్ధి వికేంద్రీకరణను మాటలకే పరిమితం చేయకుండా శ్రీకాకుళం నుంచి చిత్తూరు వరకు అభివృద్ధి చేస్తున్న ఘనత కూటమి ప్రభుత్వానిదేనని అన్నారు. గూగుల్ క్లౌడ్ సంస్థ విశాఖలో ప్రపంచంలోనే అమెరికా తర్వాత అతిపెద్ద ఏఐ హబ్, డేటా సెంటర్‌ను ఏర్పాటు చేయబోతోందని తెలిపారు. దీని ద్వారా గ్రామీణ ఆర్థిక వ్యవస్థతో పాటు వ్యవసాయం, వైద్యం, విద్య రంగాలు



బలోపేతం అవుతాయన్నారు. సముద్రగర్భ కేబుల్ వ్యవస్థ ద్వారా దేశవ్యాప్తంగా బ్రాడ్‌బ్యాండ్ వేగం పెరిగి, విశాఖ అంతర్జాతీయ డిజిటల్ కనెక్టివిటీ హబ్‌గా మారనుందని చెప్పారు. ప్రపంచం మొత్తం ఆంధ్రప్రదేశ్ వైపు చూస్తున్న వేళ, వైసీపీ నేతలు ఈ అభివృద్ధికి అడ్డుపడి, గూగుల్ సంస్థకు భూములు ఇవ్వకుండా తప్పుడు ప్రచారం చేయడం దుర్మార్గం అని ఎమ్మెల్యే విమర్శించారు. గూగుల్ ఏఐ హబ్ రాకతో విశాఖ 'సిటీ ఆఫ్ డెస్టినీ' నుంచి 'సిటీ ఆఫ్ డిజిటల్ డెస్టినీ' గా మారనుందని, ఈ ఒప్పందం రాష్ట్ర భవిష్యత్తుకు గేమ్ చేంజర్‌గా నిలుస్తుందని ఆయన ధీమా వ్యక్తం చేశారు.

# ఎంబీఏ సెమిస్టర్ ఫలితాల్లో స్కిమ్స్ విద్యార్థులు హవా

శ్రీకాళహస్తి, గాయత్రి వార్తలు:
రిపోర్టర్ : మునిరత్నం



కవనూరు చందన

పెర్నేటి జయలక్ష్మి

శ్రీ వెంకటేశ్వర విశ్వవిద్యాలయం విడుదల చేసిన ఎంబీఏ మూడో సెమిస్టర్ ఫలితాల్లో శ్రీ కాళహస్తీశ్వర ఇన్స్టిట్యూట్ ఆఫ్ ఇన్ఫర్మేషన్ అండ్ మేనేజ్మెంట్ సైన్సెస్ విద్యార్థులు యూనివర్సిటీ స్థాయిలో ఉత్తమ ఫలితాలు సాధించారని మంగళవారం ఆ విద్యాసంస్థల డైరెక్టర్ మిద్దెల హరి తెలిపారు. పేర్నేటి జయలక్ష్మి 8.10 పాయింట్లు తో మొదటి, కావునూరు చందన 8.08 పాయింట్లు తో ద్వితీయ, నైనారు ఇందుమతి 7.98 పాయింట్లతో తృతీయ స్థానాలు పొందారని వివరించారు. అదేవిధంగా తమ కళాశాల నుండి ఎంబీఏ విద్యార్థులు ఇలా యూనివర్సిటీ స్థాయిలో 97 శాతంతో మా విద్యార్థులు ఉత్తీర్ణత సాధించడం తమకు ఎంతో సంతోషంగా ఉందన్నారు.విద్యార్థులు ఇంత మంచి మార్కులు సాధించడానికి కారణం కళాశాలలో జరిగేవారాంతపు పరీక్ష లు, క్లాస్ రూమ్స్ , సెమినార్స్, గెస్ట్ లెక్చరర్స్, గ్రూప్ డిస్కషన్ కారణమన్నారు . తమ కళాశాలలో చదువుతోపాటు క్రీడల్లో కూడా విద్యార్థులకు శిక్షణ అందించి వారిలో క్రీడా నైపుణ్యాలను మెరుగుపరుస్తున్నామని చెప్పారు. అదేవిధంగా ప్రాంగణ ఎంపికల ద్వారా ఎంతోమంది విద్యార్థులు ఉద్యోగవకాశాలు ఉంది జీవితంలో ఉన్నత స్థానాలకు చేరుకుంటున్నారని తెలిపారు.ఈ కార్యక్రమంలో హెచ్ ఓ డి లు,అధ్యాపక బృందము విద్యార్థులు పాల్గొన్నారు.

# ఫ్యాక్టరీలో నడుపుటకు నిర్ణయం

గాయత్రి వార్తలు

ఫ్యాక్టరీలు యధావిధిగా నడుపుకునేందుకు నిర్ణయం తీసుకున్నట్లు ఫ్యాక్టరీ యజమానులు ప్రకటించారు. ఈ సందర్భంగా ఫ్యాక్టరీ యజమానుల సంఘం విడుదల చేసిన ప్రకటనలో పేర్కొన్న వివరాలు ఇలా ఉన్నాయి. 1వ తారీకు నుండి సంయుక్తంగా ఫ్యాక్టరీలు ఆపి నిరసన తెలియజేయుట వలన ఏ ఎన్ ఆర్ వాళ్ళు 9వ తారీఖున అగ్రిమెంట్ చేసుకోకుండా 24 తారీకు వరకు టైం తీసుకోవడం జరిగింది ఇది మన నైతిక విజయం. అయితే మనకు ఏఎంఆర్ వాళ్లకు నాలుగు దఫాలుగా చర్చలు జరిగినవి కానీ పరిష్కారం దొరకలేదు. అప్పుడు ఎమ్మెల్యే విజయకుమార్ ను మంత్రి స్వామి ని కలిసి మన సమస్యలు తెలియపరచటం అయింది. వారి చొరవ వల్ల మైన్స్ మినిస్టర్ కొల్లు రవీంద్ర నుంచి శనివారం కబురు వచ్చింది. శనివారం విజయవాడ వెళ్లి మినిస్టర్ ని కలిసి మన సమస్యలు చెప్పిన మీదట రెండు మూడు రోజులలో సమస్య పరిష్కారం చేస్తాము అని హామీ ఇచ్చినారు. ఈ రోజు ఎమ్మెల్యే విజయకుమార్ మరియు ఎమ్మెల్యే నారాయణరెడ్డి మంత్రి సూచన మేరకు కలిసి మన సమస్యలు విని ఇది జిల్లా మొత్తం సమస్య కావున మేము ఏఎంఆర్ వాళ్ళతో చర్చించి మీకు న్యాయం చేస్తామని హామీ ఇచ్చినారు కావున మనం మన ఫ్యాక్టరీలు నడుపుకొనుటుకు నిర్ణయం తీసుకోవడం జరిగింది